## ఇండో-పసిఫిక్ కమాండ్ పేరును మార్చేసిన అమెరికా

**యునైటెడ్ స్టేట్స్ పసిఫిక్ కమాండ్‌గా మార్పు**

వాషింగ్టన్,జూన్17(ప్రజాజ్యోతి): ఫ్రాన్స్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య ద్వైపాక్షిక భేటీ జరుగుతున్న సమయంలో చోటు చేసుకున్న ఓ కీలక పరిణామం ఇరు దేశాల మధ్య సమస్యలను సృష్టించేలా కనిపిస్తోంది. అమెరికా తన కీలక సైనిక కమాండ్ అయిన

మిగతా1 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## అమెరికా అధ్యక్ష భవనంపై ఉగ్రదాడికి కుట్ర

**ముందే పసిగట్టి అడ్డుకున్న ఇంటిలిజెన్స్**

వాషింగ్టన్,జూన్17(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్ష భవనంపై భారీ ఉగ్రదాడి చేసేందుకు పన్నిన కుట్రను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ భగ్నం చేసింది. డొనాల్డ్ ట్రంప్ 80వ పుట్టిన రోజు సందర్భంగా వైట్‌హౌస్‌లో నిర్వహించిన యూఎఫ్‌సీ ఈవెంట్‌ను లక్ష్యంగా చేసుకుని డ్రోన్లు, స్నైపర్లతో దాడి చేయాలని

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 18 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 102 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: దశమి - 25:00:48 వరకు నక్షత్రంఉత్తరాభాద్ర - 09:22:30 వరకు కరణంవణిజ - 13:55:11 వరకు, విష్టి - 25:00:48 వరకు పక్షంకృష్ణ యోగంఆయుష్మాన్ - 06:29:28 వరకు, సౌభాగ్య - 28:02:32 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

# హర్మూజ్‌లో ఆంక్షలు ఉండరాదు

- భారత నావికుల రక్షణ మాకు ముఖ్యం
- ఆంక్షలు తొలగించడం ప్రపంచానికి అవసరం
- ట్రంప్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ
- ప్రధాని మోడీ తనకు మంచి మిత్రుడు
- మరోమారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య

ప్యారిస్,జూన్17(ప్రజాజ్యోతి): హర్మూజ్ జలసంధి వద్ద ఎలాంటి ఆంక్షలు ఉండొద్దని, అక్కడ స్వేచ్ఛా వాణిజ్యం జరగాలని ప్రధాని మోదీ అన్నారు. అక్కడ వేలాది మంది భారత నావికుల భద్రతే తమకు ముఖ్యమని, వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సులో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో శాంతి కోసం ట్రంప్ కృషి చేశారని, హర్మూజ్ తెరవడంతో ప్రపంచ

మిగతా 12లో..

## ఇరాన్ యుద్ధంతో ఇంధన సంక్షోభం

- ఇంధన సంక్షోభంలో ప్రపంచ దేశాలు
- ఆర్థికంగా వెనకబడ్డ దేశాలను ఆదుకోవాలి
- జి-7 సైదస్సులో ప్రధాని మోడీ వెల్లడి

ప్యారిస్,జూన్17(ప్రజాజ్యోతి): ఫ్రాన్స్‌లోని ఎవియాన్-లే-బేలో బుధవారం జరిగిన జీ-7 కూటమి దేశాల సమావేశంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. జీడీపీ, వాణిజ్య గణాంకాలను దాటి, ఆర్థిక వృద్ధిపై చర్చలు ఉండాలన్నారు. 'అందరికీ సమాన, స్థిర ఆర్థిక వృద్ధి అంశం'పై చర్చ జరపడం మంచి విషయమన్నారు. వృద్ధి గురించి ప్రస్తావన వస్తే.. జీడీపీ, వాణిజ్య గణాంకాలు ప్రధానంగా ఉండకూడదు. ఎవరిది వృద్ధి..ఎవరికి వృద్ధి.. అది ఏ దిశలో ఉంది.. అనే అంశాలను చర్చించాలని మోదీ పేర్కొన్నారు.

మిగతా 12లో..



## సైబర్ నేరస్థులు పరాన్న జీవులు

**ప్రజలను మోసగించే వారు సమాజానికి చేటు**

**అలాంటివారు జైల్లో ఉండడమే కరెక్ట్**

**సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ,జూన్17(ప్రజాజ్యోతి): సైబర్ నేరస్థులు అమాయక ప్రజలను మోసంచేసి కోట్లాది రూపాయలు కాజేసే పరాన్నజీవులని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న వారిపై చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఈ మేరకు ఓ సైబర్ ఫ్రాడ్ కేసులో నిందితుడికి బెయిల్ నిరాకరించి, ఆ పిటిషన్‌ను తిరస్కరిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది న్యాయస్థానం. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా.. సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం

మిగతా 12లో..

## జొన్నల కొనుగోలుకు లంచం డిమాండ్

**మనస్తాపంతో రైతు ఆత్మహత్య**

ఆదిలాబాద్,జూన్17(ప్రజాజ్యోతి): రైతుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. అప్పులు చేసి పంటలు పండిస్తే కొనేనాథుడు లేక వర్షాలకు ధాన్యం తడిసిపోయి రైతులు అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. తాజాగా ఆదిలాబాద్ జిల్లాలో మరో రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన నుగూరే పాండురంగ్(48) అనే రైతు తాను పండించిన జొన్న పంటను విక్రయించేందుకు మే 23న తేదీన సిరికొండ కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లాడు. హమాలీలకు డబ్బులు



# ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు

- ఆ భావన నుంచి అంతా బయటపడితే మంచిది
- ఇక్కడే మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం
- సర్కార్ బడుల నుంచే ఐఎఎస్,ఐపిఎస్‌లు వచ్చారు
- అందరికీ విద్య లక్ష్యంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు
- కులమతాలకు అతీతంగా విద్య అందించాలన్న లక్ష్యం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ఆరుట్లలో రూ.15 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్
- స్కూల్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అంతర్జాతీయ ప్రమాణాలతో పబ్లిక్ స్కూల్ ఏర్పాటు
- ఆరుట్లలో సరదాగా గడిపిన సీఎం రేంవత్ రెడ్డి
- స్కూల్ విద్యార్థులతో కలసి సీఎం బ్రేక్ ఫాస్ట్..
- ఫుట్ బాల్ ఆడి విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన సీఎం

రంగారెడ్డి,జూన్17(ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసిన మైదానంలో సరదాగా విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు

మిగతా 2లో..

## సీఎం రేవంత్‌తో ఈషాసింగ్ భేటీ

హైదరాబాద్,జూన్17(ప్రజాజ్యోతి): మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత ఈషా సింగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్ (రైఫిల్/పిస్టల్) 2026 పోటీల్లో స్వర్ణం సాధించి ప్రపంచ రికార్డు కైవసం చేసుకున్న నేపథ్యంలో ఈషా సింగ్‌ని సిఎం రేవంత్ అభినందించి, సత్కరించారు.



# రాష్ట్రంలో సంక్షేమం లేదు.. అంతా సంక్షోభమే

- దండుపాళ్యం బ్యాచ్ రాష్ట్రాన్ని దోచుకుంటోంది
- జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి సున్నా
- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కేసీఆర్ మళ్లీ సీఎం
- సర్‌పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాల్సిందే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన
- పాలేరు నియోజకవర్గ బూత్ కార్యకర్తలతో భేటీ




ఖమ్మం,జూన్17(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో సంక్షేమం లేదని.. ఎక్కడ చూసినా కూల్చివేతలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అయితే ఇక్కడ మంత్రులు ఆయనను మించిపోయారంటూ దుయ్యబట్టారు. రెవెన్యూ మంత్రి అవినీతికి హద్దు లేకుండా పోయిందని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో బూత్‌లెవల్ కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించారని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు

మిగతా 2లో..

## వరంగల్ పర్యటనలో పవన్ కళ్యాణ్

అభిమాని చిన్నారి నిరంజన్‌కు పరామర్శ

వైద్యం కోసం లక్ష రూపాయాల ఆర్థికసాయం

భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు



వరంగల్,జూన్17(ప్రజాజ్యోతి): ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్ (17)ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించారు. బుధవారం హనుమకొండ, హనుమాన్ నగర్‌లోని బాలుడి ఇంటికి వెళ్లారు. బాలుడితో కొద్దిసేపు ముచ్చటించారు. నిరంజన్ కుటుంబానికి పవన్ భరోసా ఇచ్చారు. నిరంజన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష ఆర్థిక సాయం అందించారు. చిన్ననాటి నుంచి మీరంటే ప్రాణం అని చెప్పిన

మిగతా 12లో..

## సర్‌తో ముస్లిం ఓట్ల తొలగింపు కుట్ర

బెంగాల్, బిహార్‌లే ఇందుకు నిదర్శనం

మీడియాతో మంత్రి అజారుద్దీన్ వ్యాఖ్య




హైదరాబాద్,జూన్17(ప్రజాజ్యోతి): 'సర్' ప్రక్రియతో ముస్లింల ఓట్లను తొలగించే అవకాశముందని తెలంగాణ మంత్రి అజారుద్దీన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. 'సర్' అందరి అంశమైనా.. ముస్లింల ఓట్లనే టార్గెట్ చేస్తారని ఆరోపించారు. పశ్చిమబెంగాల్, బిహార్‌లో ముస్లింల ఓట్లు తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలోనూ అలాంటి కుట్రలకు పాల్పడే ఛాన్స్ ఉందని ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి

మిగతా 2లో..

## నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు శుభవార్త

రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా బస్సు ప్రయాణం

రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



కరీంనగర్,జూన్17(ప్రజాజ్యోతి): ఈనెల 21న నిర్వహించే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. విద్యార్థులు హాల్ టిక్కెట్ చూపించి ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చన్నారు. రవాణా కోసం విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. బుధవారం మంత్రులు

మిగతా 2లో..

## పుల్వామా తరహాలో మరో దాడికి ఎత్తు

**ఐఎస్ఐ ఉగ్రవాదుల ముఠా అరెస్ట్**

న్యూఢిల్లీ,జూన్17(ప్రజాజ్యోతి): పాకిస్థాన్ గూఢచారి సంస్థ అయిన ఐఎస్ఐ మద్దతుతో భారత్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న అంతర్జాతీయ ఉగ్రముఠాను ఢిల్లీ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఏడుగురిని అరెస్ట్ చేయగా.. వారిలో ఆరుగురు ఉత్తర్‌ప్రదేశ్‌లోని గాజియాబాద్ వాసులుగా పోలీసులు గుర్తించారు. గాజియాబాద్‌లో అరెస్టయిన ఆరుగురిలో నలుగురు గతంలో

మిగతా 2లో..

# సంపాదకీయం

## విద్యార్థులకు నీట్ కటకటలు !

నీట్ ఏ ముహూర్తాన ప్రవేశ పెట్టారో కానీ ఎప్పుడూ సవ్యంగా సాగడం లేదు. ఈ నెల 21 తిరిగి నీట్ నిర్వహించబోతున్నారు. ఈ క్రమంలో పరీక్షాపత్రం సిద్ధం చేసిన వారిని రహస్య ప్రాంతంలో విడిది చేయించారు. వారికి ఫోన్, టివి లాంటివి అందుబాటులో లేకుండా రహస్యంగానే ఉంచారు. గతంలో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఎంసెట్ నిర్వహించుకున్నప్పుడు ఎక్కడా లోపాలు లేవు. సాఫీగా ఎంసెట్ జరిగింది. మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లు సాఫీగా సాగాయి. కానీ ఎప్పుడైతే జాతీయ స్థాయిలో నీట్ ప్రవేశ పెట్టాక గందరగోళం, పేపర్ లీక్‌లు సర్వసాధరణంగా మారింది. తాజాగా మరోమారు పేపర్ లీక్ కావడంతో ఈ నెల 21వ తేదీన తిరిగి పరీక్షను నిర్వహించబోతున్నారు. ఇప్పుడు ప్రధాని కార్యాలయం స్వయంగా పర్యవేక్షించడం చూస్తున్నాం. హెలికాప్టర్లు, విమానాలు, సిఆర్‌పిఎఫ్ బలగాల రక్షణలో పరీక్ష నిర్వహించ బోతున్నారు. నిజానికి పరీక్షకు ప్రిపేర్ అయి గతంలోనే రాసిన అనేకమంది ఇప్పుడు తమ భవిష్యత్ ఎలా ఉంటుందో అన్న గందరగోళంలో పడ్డారు. మానసికంగా వారు ఒత్తడికి గురవుతున్నారు. యూపిపిఎస్సీ పరీక్షను సక్రమంగా నిర్వహిస్తున్నప్పుడు నీట్ పరీక్షను ఎన్‌టిఎ ఎందుకు సరిగా నిర్వహించడం లేదని సుప్రీం కోర్టు గతంలోనే మొట్టి కాయలు వేసింది. నీట్ పరీక్షను పక్కాగా నిర్వహించడంలో విఫలం అయిన ఎన్‌టిఎపై చర్యలు తీసుకోకుండా విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్న తీరు సమస్యగా మారింది. ఇకపోతే 21న పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు నీట్-యూజీ పరీక్ష అడ్మిట్‌కార్డుల డౌన్‌లోడింగ్ పక్రియలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అడ్మిట్‌కార్డులు నీట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని ఆ పరీక్షను నిర్వహించే 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్‌టీఏ) ఆదివారం ప్రకటించగానే.. విద్యార్థులు భారీ సంఖ్యలో వెబ్‌సైట్‌ను సందర్శించారు. అయితే, పోర్టల్ తెరుచుకోవటానికి చాలా సమయం పడుతోందని, మధ్యలోనే నిలిచిపోతోందని, టైమ్‌ఔట్ ఎర్రర్స్‌ని చూపిస్తోందని అనేక మంది సోషల్ మీడియాలో పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీ, పరీక్షకు మళ్లీ సన్నద్ధం కావటంలో ఇప్పటికే తాము తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉంటే.. ఈ సమస్యలు ఏమిటని అసహనం వ్యక్తం చేశారు. అడ్మిట్‌కార్డుల విషయంలో ఈ పరిస్థితి ఉంటే.. ఫీజు రిఫండ్ అంశంలోనూ సమస్యలు తలెత్తాయని తెలిపారు. రిఫండ్ కోసం తమ బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించిన తర్వాత కూడా.. వివరాలు ఇవ్వలేదంటూ వెబ్‌సైట్‌లో కనిపించిందని పలువురు వెల్లడించారు. మరికొందరు, తమకు తెలియకుండా.. రిఫండ్ అవసరం లేదనే ఆప్షన్‌ను సెలక్ట్ చేశామని, రిఫండ్ కోసం ఈ ఆప్షన్‌ను ఎడిట్ చేసుకునే అవకాశం కల్పించాలని ఎన్‌టీఏకు విజ్ఞప్తులు చేశారు. అడ్మిట్‌కార్డుల కోసం ప్రత్యామ్నాయ విధానాలను కూడా అందుబాటులో ఉంచాలని, బ్యాంకుఖాతాల ధ్రువీకరణ పక్రియను సులభతరం చేయాలని పలువురు ఎన్‌టీఏకు సూచించారు. కాగా, ఈ ఫిర్యాదులపై ఎన్‌టీఏ సోమవారం స్పందిస్తూ.. విద్యార్థులు భారీ సంఖ్యలో సందర్శించటం వల్ల తమ సర్వర్లలో సాంకేతిక సమస్యలు తలెత్తాయని, వాటిని సరిదిద్దటానికి నిపుణులు పని చేస్తున్నారని పేర్కొంది. ఇప్పటికే 4 లక్షల మంది విద్యార్థులు అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకున్నట్లు తెలిపింది. పేపర్ లీకేజీ, తిరిగి పరీక్ష నిర్వహణ నేపథ్యంలో నీట్ విద్యార్థులకు ఫీజును రిఫండ్ చేస్తామని ఎన్‌టీఏ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదే అదునుగా.. ఓ సైబర్ నేరస్థుడు రిఫండ్‌ల మొత్తాన్ని తన ఖాతాకు మళ్లించుకున్నాడు. బిహార్‌లోని గయ జిల్లాకు చెందిన 19 ఏళ్ల నవీన్ యాదవ్ అనే వ్యక్తి నీట్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న 150 మంది విద్యార్థుల అకౌంట్లను హ్యాక్ చేశాడు. రిఫండ్ కోసం ఆయా విద్యార్థులు ఇచ్చిన బ్యాంకు ఖాతాల వివరాల స్థానంలో తన బ్యాంకు ఖాతా వివరాలను నమోదు చేశాడు. తద్వారా ఒక్కో విద్యార్థికి రూ.1700 చొప్పున వచ్చిన రిఫండ్ మొత్తాన్ని తన ఖాతాకు మళ్లించాడు. దీనిపై ఓ విద్యార్థి తండ్రి నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ సైబర్ క్రైం బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేయగా.. అసలు విషయం బయటపడింది. నవీన్ యాదవ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు, నీట్ రీఎగ్జామ్ ప్రశ్నపత్రాలను అమ్ముతామంటూ విద్యార్థులు, తల్లిదండ్రులతో బేరసారాలు సాగిస్తున్న రాజస్థాన్‌కు చెందిన సుమేర్‌సింగ్ మీనా, ఆకాశ్‌మీనా అనే ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. టెలిగ్రాం ఛానళ్ల ద్వారా వీరు నీట్ ప్రశ్నపత్రాల గురించి ప్రచారం చేశారని, రూ.1.5 కోట్ల మేర లావాదేవీలు జరిపారని వెల్లడైంది. ఇదిలావుంటే ఈ గందరగోళం నేపథ్యంలో ఒక పరీక్ష నిర్వహణకు ఇంతగా హంగామా ఎందుకని తమిళనాడు బిజెపి మాజీ అధ్యక్షుడు, విశ్రాంత పోలీస్ అధికారి అన్నామలై ప్రశ్నించారు. పోలీసులు, హెలికాప్టర్ల వినియోగం వంటివన్నీ చేయడం, ప్రధాని కార్యాలయం సమీక్షించడం వంటివి వైఫల్యాలను ఎత్తి చూపుతున్నాయని అన్నారు. నీట్ పరీక్ష విషయంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వైఫల్యాలపై సమీక్షించాలి. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అనుసరిస్తున్న తీరుగా పటిష్టం చేయాలి. లేదా నీట్‌ను ఎత్తివేయడం మంచిది.

## సర్‌తో ముస్లిం ఓట్ల తొలగింపు కుట్ర

మొదటిపేజీ తరువాయి..

అజారుద్దీన్ మాట్లాడారు. 'సర్' అంశంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరి ఓటుని వాళ్లే కాపాడుకునే బాధ్యత తీసుకోవాలని సూచించారు. 'సర్'లో తొలగించే ఓట్లతో గెలుపు, ఓటములు ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. తాను ఎప్పుడూ మాట్లాడినా.. నిజాయితీగా మాట్లాడుతానని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. తనకు తెలుగు రాయడం, చదవడం వచ్చు అని వివరించారు. తెలుగులో మాట్లాడటం మాత్రం కొంత ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. చిన్నప్పుడు తెలుగులో రాయడం, చదవడం ప్రాక్టీస్ చేసేవాడినని తెలిపారు. తెలుగులో మాట్లాడితే తప్పులు పోతే కొంత ఇబ్బందిగా ఉంటుందని చెప్పారు. తనకు సులువుగా ఉండే భాషలోనే తాను మాట్లాడుతానని అన్నారు. తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అనవసరపు విమర్శలు చేస్తూనే ఉంటాయని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అద్భుతమైన పాలన అందిస్తున్నామని వ్యాఖ్యానించారు. విద్యారంగంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని మంత్రి ఉద్ఘాటించారు. కేసీఆర్ హయాంలో పెండింగ్‌లో పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ని తమ ప్రభుత్వం చెల్లిస్తోందని స్పష్టం చేశారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చాలామంది పేదలకు సాయపడ్డానని.. పలు సమస్యలు పరిష్కరించానని తెలిపారు. తనకు పబ్లిసిటీపై మోజు లేదని అన్నారు. 200 మందికి పైగా ఆయా సమస్యలు పరిష్కరించాలని తనకు దరఖాస్తులు ఇచ్చారని తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించానని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు.

## నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ మానకొండూరు మండలం తిమ్మాపూర్ నుంచి కరీంనగర్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీలో ఉద్యోగాల సంఖ్య పెంచామని, ఆర్టీసీ కార్మికులకు అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఆర్థికంగా మహిళలను బలోపేతం చేసేందుకు ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని గుర్తు చేశారు. ఆర్టీసీలో మరిన్ని సేవలను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈనెల 21న జరిగే నీట్ పరీక్షలకు ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు.



# రాష్ట్రంలో సంక్షేమం లేదు.. అంతా సంక్షోభమే



మొదటిపేజీ తరువాయి..

ఎన్నికలు జరిగినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తిరిగి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయం సంక్షోభంలోకి పోతే పట్టించుకున్న దిక్కు లేదని కేటీఆర్ విమర్శించారు. ఆర్థిక మంత్రి కమిషన్లకు అక్రమాలకు అంతం లేదన్నారు. రాష్ట్రంలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని.. వారికి కనీసం యూరియా ఇచ్చే పరిస్థితి లేదని మాజీ మంత్రి అన్నారు. కేసీఆర్ చేసిన అప్పు..కాళేశ్వరం, భక్తరామదాసు, తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసమని స్పష్టం చేశారు. పేద విద్యార్థుల కోసం మెడికల్ కళాశాలలు,



నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. బూత్‌ల వారీగా బలమైన కార్యకర్తల నిర్మాణం జరగాలని కేటీఆర్ అన్నారు. సర్ అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని.. దేశంలో ఇప్పటికి 13 సార్లు జరిగిందని.. ఇప్పుడు 14వ సారి అని తెలిపారు. సర్‌ను పట్టించుకోక పోతే నష్టం తప్పదన్నారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల25 వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్క అంశాన్ని ప్రస్తావించాలని సూచించారు. ఇది చాలా కీలకమైన సమయమని, ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలన్నారు. 'నిజాయతీగా ఎన్నికలు జరిగితే కేసీఆర్ ఈరోజు 100 సీట్లతో గెలుస్తారు.. నిజాయతీగా గెలవాలంటే మనం జాగ్రత్తగా ఉండాలి' అంటూ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లా ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. దాచుకోవడం దోచుకోవడం తప్ప జిల్లా అభివృద్ధికి వారు పాటుపడిందేమి లేదని స్వార్థ ప్రయోజనాల కోసమే పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఒక మంత్రి భూముల కబ్జాలకు పాల్పడుతుంటే, మరో మంత్రి వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారన్నారు. ఇక ఆర్థిక మంత్రి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. ప్రతిరోజు కేసీఆర్ అప్పులు చేశాడని మొరుగుతున్న నాయకులు ఎందుకు చేశారో బదులిచ్చారు. కేసీఆర్ చేసిన అప్పులకు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సజీవ సాక్షాలుగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో లక్షల కోట్లు అప్పుచేసి ఏమి అభివృద్ధి చేసిందో రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారన్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి ఆలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ దందాలకు పాల్పడుతూ అనేక అక్రమాలకు ఊతమిస్తున్నారన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో దృశ్యాలను సభా వేదికపై ప్రదర్శించారు. మరికొద్ది రోజుల్లో ఎస్ ఐ ఆర్ పక్రియ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ప్రతి బిఎల్ఎ అప్రమత్తంగా ఉండాలన్నారు. అర్హత గల వ్యక్తుల ఓటర్లు తొలగించకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో దిశా నిర్దేశర చేశారు. డిజిటల్ సభ్యత్వ నమోదులో యువత క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనకు వచ్చిన యువ నేత కేటీఆర్ కు అటు హెల్ప్ వద్ద ఇటు సభా ప్రాంగణం వద్ద కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తక్కలపల్లి రవీందర్రావు, తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు లింగాల కమల్ రాజ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, దిండిగాల రాజేందర్, మరికంటి ధనలక్ష్మి, పాలేరు నియోజకవర్గ నాలుగు మండలాల పార్టీ మాజీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషపోయిన వీరన్న, పున్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు

మొదటిపేజీ తరువాయి..

అపోహలు ఉన్నాయని.. అందరి అపోహలు తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని.. పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని సీఎం విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ కులానికొక స్కూల్ పెట్టారన్నారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువస్తే విమర్శలు చేశారని.. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకే మెస్సీని స్కూల్స్‌ను ఏర్పాటు చేశామని సీఎం వివరించారు. విద్యా కమిషన్ వివిధ జిల్లాలు, రాష్ట్రాలు, దేశాలను సందర్శించి రూపొందించిన నివేదిక ఆధారంగానే ఈ కొత్త విద్యా విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన 'దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది' అనే భావనను స్ఫూర్తిగా తీసుకుని విద్యా రంగంలో మార్పులు తీసుకొస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో సమూల మార్పు సాధ్యమవుతుందని, అందుకే విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఆరుట్ల టీపీఎస్‌లో ఇప్పటికే 1,814 మంది విద్యార్థులు చేరారని సీఎం తెలిపారు. భారీగా దరఖాస్తులు రావడంతో అడ్మిషన్లు లేవని బోర్డు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఈ విజయానికి అక్కడి ఉపాధ్యాయుల కృషే కారణమని, వారు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తెలిపారు. విద్య ద్వారా సమానత్వాన్ని పెంపొందించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశం ఒలింపిక్స్‌లో ఆశించిన స్థాయిలో పతకాలు సాధించలేకపోతోందని అన్నారు. ఇటీవల దక్షిణ కొరియాను సందర్శించి అక్కడి క్రీడా విధానాలను అధ్యయనం చేశానని చెప్పారు. 2034 నాటికి తెలంగాణ నుంచి ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించే క్రీడాకారులను తయారుచేయాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాజకీయ స్వార్థంతో కొందరు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన స్కూల్ కిట్లు అందించేందుకు పారదర్శకంగా టెండర్లు నిర్వహించినప్పటికీ.. కొందరు అవినీతి ఆరోపణలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. ఉన్నత విద్యావంతులు కూడా వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం బాధాకరమని అన్నారు.

రాష్ట్ర యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని సీఎం తెలిపారు. ఈ నెల 19న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో గవర్నర్ సమక్షంలో డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలతో మాట్లాడారు. ప్రీ-ప్రైమరీ విభాగాలను సందర్శించారు. పాఠశాల లైబ్రరీ, తరగతి గదులు, ఇన్నోవేషన్ ల్యాబ్, ఫిజిక్స్, బాటనీ, కెమిస్ట్రీ ల్యాబ్స్‌ను సందర్శించిన సీఎం.. అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం



తీసుకువచ్చామని తెలిపారు. మెస్సీ.. డ్రగ్స్ ముఠా లీడర్ కాదని, ఆర్థిక నేరగాడు కాదన్నారు. గత ప్రభుత్వం యూనిఫామ్‌లు ఇస్తే.. నెల రోజులకే చిరిగి పోయాయని విమర్శిస్తూ.. ఈ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్ఫూర్తినిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరం అన్నారు. త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తాం. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకు మెస్సీని హైదరాబాద్‌కు తీసుకొస్తే విమర్శలు చేశారు. విద్యాకిట్ల పంపిణీ కోసం రూ.680 కోట్లతో టెండర్లు పిలిచాం. రూ.680 కోట్ల టెండర్లలో రూ.2వేల కోట్ల స్కామ్ జరిగిందని ఒకాయన అంటున్నారు.. ఎలా సాధ్యమో చెప్పాలి.

విద్యారంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం' అని సీఎం అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్విద్యా రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ విద్యా నమూనా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 25 లక్షల మంది విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యాశాఖ కోసం రూ.8,500 కోట్లను కేటాయించిందని ఆయన వెల్లడించారు. విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఉద్యోగాలు రావన్న అపోహలు పేద ప్రజల్లో ఉన్నాయని, ఆ నమ్మకాన్ని తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్



తాను కూడా గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం గుర్తు చేసుకున్నారు. ఆరో తరగతి చదవడానికి రోజూ ఆరు కిలోమీటర్లు నడిచి వెళ్లేవాడినని చెప్పారు. తమ కుటుంబం ఆర్థికంగా బాగానే ఉన్నప్పటికీ చదువుకున్నవారు లేరని, 17 ఏళ్ల వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చానని వివరించారు. దేశ ప్రధానులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు సహా ఎన్నో ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్నారని ఆయన పేర్కొన్నారు. సమాజంలో కులాల మధ్య గోడలు నిర్మిస్తున్నారని, ఆ గోడలను కూల్చాలనే ఉద్దేశంతో అన్ని వర్గాల పిల్లలు కలిసి చదివేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నామని సీఎం తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో సీఎం మొక్క నాటారు. డ్యాన్స్, మ్యూజిక్ రూమ్‌ను సందర్శించారు. ఫుట్‌బాల్ గ్రౌండ్‌ను సందర్శించి విద్యార్థులతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. కిచెన్‌ను సందర్శించి పూరీలు చేశారు. మొత్తంగా సరదాగా గడిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆరుట్లలో బహిరంగ సభను ఏర్పాటు చేయగా.. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## అమెరికా అధ్యక్ష భవనంపై ఉగ్రదాడికి కుట్ర

మొదటిపేజీ తరువాయి..

కొందరు వ్యక్తులు పన్నిన కుట్రను అధికారులు ముందుగానే గుర్తించి అడ్డుకున్నారు. ఈ కేసులో ఇప్పటివరకు ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎఫ్‌బీఐ వెల్లడించింది. నిందితులు ఐదుగురిలో ఒకరైన 19 ఏళ్ల ట్రైసెన్ ప్రాపర్ తల్లి ఇచ్చిన సమాచారంతోనే ఎఫ్‌బీఐ ఈ కుట్రను భగ్నం చేసింది. గూఢచర్యం, భారీగా ఆయుధాలు కొనుగోలు చేయడం, హిట్ అండ్ రన్ మిషిన్ల గురించి కొందరితో అతడు మాట్లాడుతుండడాన్ని ఆమె గమనించి అనుమానించింది. వెంటనే ఆమె స్థానిక పోలీసులకు సమాచారం అందించింది. దీంతో ఎఫ్‌బీఐ అప్రమత్తమై నిందితులను అదుపులోకి తీసుకుంది. ఎఫ్‌బీఐ అధికారులు చెప్పిన వివరాల ప్రకారం.. నిందితులు పేలుడు పదార్థాలు అమర్చిన డ్రోన్లతో వైట్‌హౌస్ సమీపంలోని భవనాలపై దాడి చేసి, ప్రజల్లో భయాందోళనలు సృష్టించాలనుకున్నారు. అనంతరం బయటకు పరుగులు తీసే ప్రజలపై స్నైపర్లతో కాల్పులు జరపాలనుకున్నారు. కొందరు నిందితులు ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్‌ల ద్వారా ప్రణాళికలు రూపొందించినట్లు దర్యాప్తులో తేలింది. ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాశ్ పటేల్ దీనిని ఒక పెద్ద ఉగ్రదాడి కుట్రగా అభివర్ణించారు. సరైన సమయంలో చర్యలు తీసుకోకపోయి ఉంటే భారీ ప్రాణనష్టం సంభవించేదని పేర్కొన్నారు. ఈ బృందంలోని వ్యక్తులకు ఒకరితో ఒకరికి సంబంధం లేదని ఎఫ్‌బీఐ అధికారులు తెలిపారు. వీరంతా ప్రభుత్వ వ్యతిరేకులని, లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధించిన ÷ళ్లైపై ట్రంప్ యంత్రాంగం తీరుతో నిరాశ చెందిన వారని, యూదు వ్యతిరేకులని పేర్కొన్నారు. ప్రస్తుతం అరెస్టు చేసిన వారిపై అధికారులు పలు కేసులు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

## ఇండో-పసిఫిక్ కమాండ్ పేరును మార్చేసిన అమెరికా

మొదటిపేజీ తరువాయి..

'యూఎస్ ఇండో-పసిఫిక్ కమాండ్' పేరును మార్చింది. 'ఇండో'ను తొలగించి 'యునైటెడ్ స్టేట్స్ పసిఫిక్ కమాండ్' అని నామకరణం చేసింది. ఈ సైనిక కమాండ్ ఎక్కడెక్కడ పని చేస్తుందో తెలుపుతూ తమ వెబ్‌సైట్‌లో అమెరికా రక్షణ శాఖ ఓ మ్యాప్‌ను ఉంచింది. ఆ మ్యాప్‌లో 'పాక్ ఆక్రమిత కశ్మీర్'ను పాకిస్థాన్‌లో భాగంగా చూపించింది. దీంతో వివాదం మరింత ముదిరింది. కాగా, సైనిక కమాండ్ పేరు మార్పు కేవలం చారిత్రక వారసత్వాన్ని (౹÷ణజీఞా) పునరుద్ధరించడానికేనని, కమాండ్ బాధ్యతలు, వ్యూహాత్మక లక్ష్యాలు లేదా కార్యకలాపాల్లో ఎలాంటి మార్పూ ఉండదని అమెరికా రక్షణ శాఖ స్పష్టం చేసింది. 947 జనవరి 1న నాటి అమెరికా అధ్యక్షుడు హ్యారీ ట్రుమ్యాన్ యూఎస్ పసిఫిక్ కమాండ్‌ను ఏర్పాటు చేశారు. అమెరికా వెస్ట్ కోస్ట్ నుంచి భారత పశ్చిమతీరం వరకు గత ఏడు దశాబ్దాలుగా ఈ కమాండ్ సేవలందిస్తోంది. అయితే ట్రంప్ తొలిసారి అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత 2018లో దీని పేరును 'యూఎస్ ఇండో-పసిఫిక్ కమాండ్'గా మార్చారు. ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ అమెరికా యూటర్న్ తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

## పుల్వామా తరహాలో మరో దాడికి ఎత్తు


మొదటిపేజీ తరువాయి..

పుల్వామా ప్రాంతాన్ని సందర్శించినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడి నుంచి సున్నితమైన సమాచారాన్ని పాక్‌కు పంపినట్లు అనుమానిస్తున్నారు. పుల్వామా తరహాలో మరో పెద్ద దాడికి పాక్ ప్లాన్ చేస్తోందనే కోణంలో దర్యాప్తు సాగిస్తున్నారు. ఈ ముఠా ఢిల్లీ నుంచి జమ్మూ వరకు గల ప్రముఖ రైల్వే స్టేషన్ల వద్ద సోలార్ సంబంధిత సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుచేసి భారత సైనికుల కదలికలను గుర్తించేందుకు యత్నించినట్లు పోలీసులు వెల్లడించారు. ఇప్పటికే వీరు ఢిల్లీలోని కాంట్, హరియాణాలోని సోనిపట్ రైల్వే స్టేషన్ల వద్ద అలాంటి కెమెరాలను అమర్చినట్టు గుర్తించారు. దర్యాప్తులో మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. భారతీయ ఫోన్ నంబర్లకు వచ్చే ఓటీపీలను విదేశీయులకు పంపిస్తూ వాట్సాప్, సోషల్ మీడియా అకౌంట్లను నిర్వహించుకునేందుకు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. ఇందుకు రూ.500 నుంచి రూ.5 వేల వరకు వసూలు చేసినట్లు తెలుస్తోంది. సిమ్ కార్డుల చోరీ, గతంలోనే యాక్టివేట్ చేసిన సిమ్‌లను కొనుగోలు చేయడం వంటివి వినియోగించినట్లు సమాచారం. ఆర్థిక లావాదేవీలనూ తమ సొంత అకౌంట్ల ద్వారా కాకుండా జనసేవా కేంద్రాలు, స్థానిక దుకాణాల ద్వారా నగదు రూపంలో స్వీకరించి పోలీసుల కళ్లుగప్పేందుకు యత్నించినట్టు అధికారులు తేల్చారు. ఈ కేసులో మరికొందరి ప్రమేయంపైనా విచారణ కొనసాగుతోందని, దేశ భద్రతకు ముప్పుగా మారే ఇలాంటి నెట్‌వర్క్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## జొన్నల కొనుగోలుకు లంచం డిమాండ్

మొదటిపేజీ తరువాయి..

చెల్లించిన అనంతరం లారీలో లోడ్ చేసేందుకు అదనంగా డబ్బులు ఇవ్వాలని కొనుగోలు కేంద్రం సిబ్బంది డిమాండ్ చేశారు. తన దగ్గర డబ్బులు లేవని చెప్పినా అధికారులు పట్టించుకోలేదని, పది రోజులైనా జొన్నలు లోడ్ చేయలేదని మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.



## ప్రైవేట్ వద్దు.. ప్రభుత్వ పాఠశాలే ముద్దు

– పిల్లలను సర్కారు బడిలో చేర్పించిన వార్డు సభ్యుడు




**నేరడిగొండ జూన్ 17 (ప్రజా జ్యోతి) :** "ప్రైవేట్ పాఠశాల వద్దు.. ప్రభుత్వ పాఠశాల ముద్దు" అనే నినాదాన్ని నిజం చేస్తూ ఓ ప్రజాప్రతినిధి మండలంలో ఆదర్శంగా నిలిచారు. మండలంలోని కుమారి గ్రామ పంచాయతీ పరిధిలో గల కుప్టి గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు జాదవ్ ఆకాష్ తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అందరికీ మార్గదర్శిగా నిలిచారు. గ్రామంలో నిర్వహిస్తున్న 'బడిబాట' కార్యక్రమంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలనే ఉద్దేశంతో, ఆ సంకల్పాన్ని తన ఇంటి నుంచే ప్రారంభించాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే తన ఇద్దరు పిల్లలైన బాబు అశ్విత్ (మూడవ తరగతి), పాప అతిక్షలను కుమారి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో చేర్పించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుడు ఆకాష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమం స్ఫూర్తితోనే, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని దృఢంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన వసతులు ఉంటాయని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజాప్రతినిధి హోదాలో ఉండి కూడా తన పిల్లలను ప్రభుత్వ బడికి పంపిన జాదవ్ ఆకాష్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.గంగాధర్, ఉపాధ్యాయులు రాథోడ్ వాణిశ్రీ, శివలీల, లక్ష్మి తదితరులు శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఆయన నిర్ణయం గ్రామంలోని మిగతా తల్లిదండ్రులకు ఎంతో స్ఫూర్తినిస్తుందని కొనియాడారు.

## మండల సర్పంచ్‌ల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**సారంగాపూర్,జూన్ 17,ప్రజా జ్యోతి :** మండలంలోని సర్పంచ్‌ల సమక్షంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. నూతన కార్యవర్గంలో మంతెన గంగారెడ్డి అధ్యక్షులుగా, కునేరు భూమన్న గౌరవ అధ్యక్షులుగా, కరిపె రవలి విలాస్ ప్రధాన కార్యదర్శిగా, జాదవ్ దిలీప్ ఉపాధ్యక్షులుగా, ఆడే పంచి బాయి దిలీప్ మీడియా ఇంచార్జ్‌గా, రాథోడ్ గవస్కర్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులు మంతెన గంగారెడ్డి మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి, సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రామాల సమగ్రాభివృద్ధికి పాటుపడతామని అన్నారు.గౌరవ అధ్యక్షులు కునేరు భూమన్న సర్పంచ్‌లందరూ ఐక్యంగా ఉండి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్‌లు, నూతన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

## 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

– యోగతో ఆరోగ్యం, ప్రశాంత జీవనం సాధ్యం: యోగ ఇన్‌స్పెక్టర్ సెండే రవి



**ఆసిఫాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి :** జూన్ 21న నిర్వహించనున్న 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని యోగ ఇన్‌స్పెక్టర్ సెండే రవి పిలుపునిచ్చారు. బుధవారం వాంకిడి మేజర్ గ్రామపంచాయతీలో యోగపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ అనేది మనసు, శరీరం, అంతరాత్మను ఏకం చేసే గొప్ప ప్రక్రియ అని తెలిపారు. ప్రతిరోజూ యోగ సాధన చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవితంలో ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని వివరించారు. ప్రతి ఒక్కరూ యోగను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చునార్కర్ సతీష్, ఉప సర్పంచ్ దీపక్ ముండే, మాజీ సర్పంచ్ బండే తుకారం, నాయకులు మండోకర్ అనిల్, శ్రీనివాస్, అశుతోష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20న జిల్లాలో మెగా లోక్ అదాలత్

– రాజీయే రాజమార్గం: సద్వినియోగం చేసుకోవాలి

– జిల్లా ఎస్పీ నితికా పంత్ పిలుపు



**ఆసిఫాబాద్, జూన్ 17 ప్రజా జ్యోతి :** జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ఈ నెల 20న శనివారం జిల్లాలో నిర్వహిస్తున్నామని, రాజీ పడదగిన కేసులున్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ కోరారు. బుధవారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన వివాదాలు, కుటుంబ, వైవాహిక సమస్యలు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ వేదికగా నిలుస్తుందన్నారు. చిన్న వివాదాలను పెద్ద కక్షలుగా మార్చుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకోవద్దని సూచించారు. "రాజీయే రాజమార్గం" అనే భావనతో న్యాయశాఖ కల్పించిన అవకాశాన్ని వినియోగించుకుని శాశ్వత పరిష్కారం పొందాలన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులు, కోర్టు విధుల సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాలకు కౌన్సిలింగ్ ఇస్తారని తెలిపారు. రాజీ కోరుకునేవారు సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం అందుతుందని ఎస్పీ పేర్కొన్నారు.

## కస్తూరిబా పాఠశాలను పరిశీలించిన ఎంపీడీవో రాధ రాథోడ్









**ఖానాపూర్ జూన్ 17(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని కేజీబీవీ పాఠశాలను ఎంపీడీవో రాధా రాథోడ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు100% హాజరు ఉండాలని, నాణ్యమైన భోజనం అందించి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు ఇటీవల భారీగా వీచిన గాలులకు ప్రహరీ గోడ కూలడంతో ఉన్నతాధికారులకు సమాచారం అందజేసి త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగిందని అన్నారు పాఠశాల పరిసరాలను పరిశీలించారు అనంతరం మండలంలోని సింగాపూర్ గ్రామపంచాయతీలోని నర్సరీని సందర్శించి పంచాయతీ రికార్డులను పరిశీలించారు ఎంపీడీవోతో పాటు కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు సునీత పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులు ముందుకు రావడం అభినందనీయం

– కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్





**కొమురం భీం జిల్లా ప్రతినిధి (వాంకిడి) జూన్ 17 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధికి గ్రామస్థులు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం ఎంతో అభినందనీయమని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కేరమేరి మండలం గోయగం గ్రామంలోప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని, వాటి మౌలిక వసతుల కల్పనకు నాణ్యమైన విద్యా ప్రమాణాల పెంపుదలకు తమ వంతు సహకారాన్ని అందించాలని ఆమె పిలుపునిచ్చారు.

గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు సందర్భంగా విద్యాశాఖ అధికారులతో కలిసి పాఠశాలలో నిర్వహిస్తున్న సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని అదనపు తరగతి గదుల నిర్మాణానికి మరియు పాఠశాల అభివృద్ధికి గ్రామ స్థులు, దాతలు చూపిస్తున్న చొరవను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలను ఒక ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడంలో గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసికట్టుగా ముందుకు రావడం ఆదర్శనీయమన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఇదే రీతిలో అభివృద్ధి పథంలో నడిపించాలని విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు యూనిఫారాలు మరియు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాలల్లో మంచినీటి వసతి మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, మండల విద్యాశాఖ అధికారిఉపేందర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## బూరుగుడలో ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం

– ప్రారంభించిన మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ – పేదల కల నెరవేరుస్తోన్న పథకమని వెల్లడి





**ఆసిఫాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ మండలంలోని బూరుగుడ గ్రామపంచాయతీలో నిరంజన మనోహర్‌కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాన్ని మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకమని అన్నారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొమ్మెన బాలేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మేకర్తి శ్రీనివాస్, శివప్రసాద్, వార్డు సభ్యులు బొమ్మెన నరేష్, అశ్రఫ్, జావీద్, ఫెరోజ్, ప్రసాద్, అబ్దుల్ రఫీక్, బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్సి ఆకస్మిక తనిఖీ





**మంచిర్యాలరూరల్ జూన్17(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల నగరంలోని పాత మంచిర్యాల్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నరేందర్ రాథోడ్ ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలు,జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు,ఆన్‌లైన్ ఔషధ నిర్వహణ, ఎక్స్‌పైరీ తేదీల నమోదును పరిశీలించి పలు సూచనలు చేశారు.రోజువారీగా మందుల వినియోగం,వైద్య శిబిరాలకు సరఫరా చేస్తున్న వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా ఐఎల్ఆర్,డీప్ ఫ్రీజర్ వినియోగాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.గర్భిణులు,చిన్నారులకు టీకాలు అందించే రోజుల్లో తగిన సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు కల్పించాలని ఆదేశించారు.స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని,ఐదేళ్లలోపు పిల్లలున్న ప్రతి ఇంటికి జింక్ అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.అనంతరం ల్యాబ్ సేవలను పరిశీలించిన డీఎంహెచ్‌వో, ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో వైద్యాధికారులు డా.అశోక్,డా.స్నేహలత,డెమో బుక్క వెంకటేశ్వర్, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్,సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్‌తో పాటు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే పునాది : శ్యామ్ నాయక్



**ఆసిఫాబాద్, జూన్ 17 ప్రజా జ్యోతి :** విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యామ్ నాయక్ అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ పట్టణంలోని జనక్క పూర్ 1వ వార్డు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువులో రాణించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, కౌన్సిలర్ జాడి వినోద్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నిజాం తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు పుస్తకాలను అందజేసి వారి విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమ కట్టడాలపై రాజంపేట పంచాయతీ కొరడా

అభివృద్ధి పనులకు అడ్డంకిగా ఉన్న నిర్మాణాల కూల్చివేత



**ఆసిఫాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి :** గ్రామ అభివృద్ధి, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రాజంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు చేపట్టింది. అభివృద్ధి పనులకు ఆటంకంగా మారిన నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కొన్ని అక్రమ నిర్మాణాలను మంగళవారం అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో తొలగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్సా పోచయ్య ఆధ్వర్యంలో వార్డు సభ్యులు గులాం జావిద్, నిర్మల, నానయ్య, కొమరం వేణు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ సెక్రటరీ సాయి, బిల్ కలెక్టర్ నాగేంద్రతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది కూల్చివేత కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుర్సా పోచయ్య మాట్లాడుతూ, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిబంధనల అమలు తప్పనిసరి అని అన్నారు. ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగించే అక్రమ నిర్మాణాలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి అక్రమ కట్టడాలను సహించబోమని, గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పంచాయతీ చేపట్టిన ఈ చర్యను గ్రామస్థులు స్వాగతిస్తూ, అభివృద్ధి కోసం తీసుకున్న మంచి నిర్ణయమని అభినందించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఇటువంటి చర్యలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

## ఎమ్మెల్యే సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ సత్తెనపల్లి సర్పంచ్ విజయ్ ఆనంద్



**ఖానాపూర్ జూన్ 17 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలం సత్తెనపల్లి గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ విజయ్ ఆనంద్ బుధవారం ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు జంగిలి శంకర్ సర్పంచులు ఏలేటి ప్రశాంత్ రెడ్డి నవీన్ యాదవ్ రాజు నాయక్ నాయకులు గంగారెడ్డి దామెర బక్కన్న తదితరులు పాల్గొన్నారు ఇటీవల ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా పార్టీలో చేరిన సర్పంచ్ విజయానంద్ స్వీట్ తినిపించి శాలువాతో సత్కరించగా సర్పంచిని ఎమ్మెల్యే బొజ్జుపటేల్ సన్మానించారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ

చేసిన నిర్మల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు కౌన్సిలర్ రాజుర సత్యం



**ఖానాపూర్ జూన్ 17 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణం రాజీవ్ నగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను నిర్మల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు 11వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ రాజుర సత్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని ప్రైవేటు పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలలలోనే మంచి విద్య పౌష్టిక ఆహారం అట పాటల పోటీలు అన్ని వసతులతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఎన్నడూ లేని విధంగా అన్ని వసతులు కల్పించిందని అన్నారు ప్రభుత్వ పాఠశాల ముద్దు ప్రైవేటు పాఠశాల వద్దని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గేయలత రాజామణి అంగన్వాడి టీచర్ విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## యువత బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు ఎస్సై శ్రీకాంత్




**సారంగాపూర్, జూన్ 17, ప్రజా జ్యోతి :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానకీ షర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు సారంగాపూర్ గ్రామంలో "గంజా–గస్తీ" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై శ్రీకాంత్ అన్నారు.గంజాయి వినియోగం, విక్రయం, రవాణాకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, ద్విచక్రం వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రవి, లింగరావు, గ్రామ ప్రజలు, యువకులు, నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ఖానాపూర్ కోర్టులో ప్రత్యేక బెంచ్ ఏర్పాటు

న్యాయవాద సలహా సభ్యులుగా జి నరేంద్రనాథ్ ఎస్.కె షబ్బీర్ పాషాల నియామకం



**ఖానాపూర్ జూన్ 17 (ప్రజా జ్యోతి) :** జాతీయ న్యాయ సేవ సంస్థఆదేశాల మేరకు జూన్ 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ నిర్మల్ ఖానాపూర్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ పరిధిలో పెండింగ్లో ఉన్న ఫ్రీ లిటిగేషన్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్ బెంచ్ ఏర్పాటు జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు దీనికి నిర్మల్ శ్రీశ్రీఅదనపు జ్యుడీషియల్ మేజిస్టేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ శ్రీమతి బి నికిత అధ్యక్షతన జరగనుంది దీనికి న్యాయవాదసలహా సభ్యులుగా ఖానాపూర్ పట్టణకు చెందిన అడ్వకేట్స్ జి నరేంద్రనాథ్ ఎస్.కె షబ్బీర్ పాషాలను నియమించినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు లోక్ అదాలత్ ల ద్వారా పెండింగ్లో ఉన్న కేసులు తక్కువ వ్యయంతో పరస్పర అంగీకారంతో రాజీకూర్చి కేసులు పరిష్కరించుకునేందుకు కక్షిదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలని న్యాయవాదులు కోరారు

# గ్రామాభివృద్ధే దేశాభివృద్ధికి ప్రతిబింబం

- కోట్ల రూపాయల నిధులు మంజూరు- మారనున్న గ్రామాల రూపురేఖలు
- వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నక్క రవి కిరణ్

వనపర్తి, జూన్ 17 (ప్రజాజ్యోతి): గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తూ నిధులు కేటాయించడం హర్షణీయమని వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నక్క రవి కిరణ్ అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, వీధిదీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం వల్ల గ్రామాల రూపురేఖలు




మారనున్నాయని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గ్రామాల్లో నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమాల ద్వారా గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాలుగు గ్రామాల్లో రూ.1.20 కోట్ల వ్యయంతో గోదాముల నిర్మాణానికి నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. అలాగే మహిళా సమాఖ్య భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల శాశ్వత భవనాలు, శిథిలావస్థలో ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణం కోసం మండల పరిధిలో దాదాపు రూ.3 కోట్లతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం సంతోషకరమని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రవి కిరణ్ అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సహదేవు, శివకుమార్, బుచ్చా నాయక్, అబ్దుల్లా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకోండి.. కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం

వనపర్తి, జూన్ 17 (ప్రజాజ్యోతి): వనపర్తి–పెబ్బేరు ప్రధాన రహదారి గుంతలతో ప్రమాదకరంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో జిల్లా కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (ప్రీ లిటిగేషన్ కేసు) దాఖలైంది.




పెబ్బేరు మండలానికి చెందిన న్యాయవాది సురగౌని శ్రీనివాస్ గౌడ్ వనపర్తి జిల్లా న్యాయస్థానంలో పీఎల్‌సీ నంబర్ 7/2026 కింద కేసు దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ కేసును పరిశీలించిన కోర్టు సంబంధిత రోడ్లు–భవనాల శాఖ అధికారులకు నోటీసులు జారీ చేసింది. 15 రోజుల్లోగా తమ సమాధానాన్ని కోర్టుకు సమర్పించాలని నోటీసుల్లో పేర్కొన్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రానికి అనుసంధానమైన ప్రధాన రహదారిగా ఉన్న వనపర్తి–పెబ్బేరు మార్గంలో నచ్చహళ్లి నుంచి వనపర్తి వరకు పెద్దఎత్తున గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రహదారి దుస్థితి కారణంగా ఇప్పటికే పలువురు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోగా, మరికొందరు గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఈ రహదారిపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రయాణిస్తున్నప్పటికీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. వెంటనే అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని, లేకపోతే ప్రజల మద్దతుతో న్యాయపరంగా పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.

## సామాన్యులు ఫిర్యాదు చేస్తే న్యాయం జరగదని మరొకసారి నిరూపించిన మున్సిపల్ అధికారులు... స్థానిక

నారాయణపేట ప్రతినిధి జూన్ 17 ప్రజా జ్యోతి నారాయణపేట పట్టణంలోని బాహర్ పేట వీధిలో గల 12 వార్డులో ఇంటి నెంబర్ 3.8.36 కోర్టులో కేసు నడుస్తున్నందువలన (భాగ పరిష్కారం కొరకు) ఇంటి నిర్మాణ పనులు ఆపి ఇందిరమ్మ బిల్లు నిలిపివేయాలని ఎర్ర గొల్ల గోవిందమ్మ రెండుసార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు వలన కొన్ని రోజులు పని నిలిపివేసినారు



తర్వాత వార్డు ఆఫీసర్ అయినా రవీందర్ ఫిర్యాదు దారునికి వ్యతిరేకంగా ఫస్ట్ లెవెల్ బేస్మెంట్ బిల్లుకు ఫోటోలు తీయడం జరిగింది దీనిపై విచారణ గారికి సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని 25.05.2026 రోజు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. దీని వలన ఇంటి నిర్మాణ పనులు ఆపివేసినారు మళ్ళీ ఇప్పుడు 17.06.2026 రోజు ఇంటి నిర్మాణ పనులు చేపట్టినారు దీనిపై మున్సిపల్ అధికారుల అండదండల తోనే పనులను ప్రారంభించడం జరిగింది. మున్సిపల్ అధికారులు సామాన్య ప్రజలకు ఒకలా అధికార అండదండలు ఉన్నవారికి ఒకలా న్యాయం చేయడం ఏమిటని (ఇలాంటి విషయంలో 13 వార్డులో కూడా సదా పేపర్ పై ఫిర్యాదు చేస్తే ఇంటి నిర్మాణ పనులు ఆపి, ఇందిరమ్మ బిల్లు రాకుండా చేసి వాళ్లకు అనుకూలంగా పని అయ్యేంతవరకు పనిని నిలిపివేసినారు వాళ్ళు అనుకున్న విధంగా పని అయినప్పుడే వాళ్ళు చేసిన ఫిర్యాదును వెనకకు తీసుకోవడం జరిగింది. ) ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.న్యాయవ్యవస్థలో ఇంకా తీర్పురానటువంటి కేసు ఉన్నందున ఇలాంటి చర్యలు జరగడం వలన న్యాయ వ్యవస్థను అపహాస్యం చేసేలా అధికారు లు విధులను నిర్వర్తించడం ఎంతవరకు సమంజసం అని దీనిపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం జరిగేలా చూడాలని పత్రికాముఖంగా కలెక్టర్ గారికి కన్నీటి పర్యంతం తో వేడుకోవడం జరిగింది.

# భూములు కోల్పోయే రైతులకు న్యాయం చేయడమే లక్ష్యం

వనపర్తి ప్రతినిధి, జూన్ 17 (ప్రజాజ్యోతి): బుద్ధారం పెద్ద చెరువు రిజర్వాయర్ భూ సేకరణకు సంబంధించి రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుద్ధారం పెద్ద చెరువు రిజర్వాయర్ భూ సేకరణ అంశంపై జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. రిజర్వాయర్ పరిధిలోని 101 ఎకరాల భూములకు సంబంధించిన రైతులు, గ్రామస్తులు సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, భూ సేకరణకు గురయ్యే 101 ఎకరాల్లో తమ గ్రామానికి చెందిన 200 మందికి పైగా చిన్న, సన్నకారు రైతుల భూములు ఉన్నాయని తెలిపారు. తాము పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నామని, భూములు కోల్పోతే జీవనోపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎకరానికి రూ.12.50 లక్షల పరిహారం కాకుండా, మార్కెట్ విలువకు అనుగుణంగా అధిక నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, భూములు కోల్పోనున్న రైతుల




అభిప్రాయాలను తెలుసుకునేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆయా ప్రాంతాల మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకుని పరిహారం నిర్ణయిస్తుందని చెప్పారు.

వాస్తవ పరిస్థితుల ఆధారంగా రైతులు తమ విన్నపాలను తెలియజేస్తే వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

భూములు కోల్పోయే కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత కల్పిస్తామని కూడా కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, గ్రామ సర్పంచ్ శేఖర్, రెవెన్యూ అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉదండాపూర్ నిర్వాసిత రైతులందరికీ న్యాయం చేస్తాం

- పెండింగ్ పరిహార సమస్యల పరిష్కారానికి చర్యలు : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

మహబూబ్‌నగర్, జూన్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణం వల్ల భూములు కోల్పోయిన నిర్వాసిత రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసిత రైతులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోర్టు కేసులు, ఇతర కారణాల వల్ల పరిహారం పొందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటివరకు 90 నుంచి 95 శాతం నిర్వాసిత కుటుంబాలకు పరిహారం, పునరావాస ప్యాకేజీలు అందించామని, మిగిలిన అర్హుల సమస్యలను కూడా మానవతా దృక్పథంతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి కేసును ప్రత్యేకంగా పరిశీలించి అర్హులైన ప్రతి రైతుకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం తమకు సరైన పరిహారం చెల్లించలేదని, పరిహారం మొత్తాన్ని పెంచాలని పలువురు రైతులు కోరగా, అర్హులైన ప్రతి రైతు సమస్యను




సమగ్రంగా పరిశీలించి పెండింగ్ పరిహారాలను విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఉదండాపూర్ రిజర్వాయర్ మిగిలిన పనులను పూర్తి చేసి రానున్న ఏడాదిన్నర కాలంలో నీటిని నిల్వ చేసే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రాజెక్టు పూర్తికి రైతులు సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కల్పించి అర్హులైన వారికి పరిహారం అందజేస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు మాట్లాడుతూ సోమశిలలో ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులను మానవతా దృక్పథంతో పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిహారం అందజేస్తామని తెలిపారు. నిర్వాసిత రైతులు ఆందోళన చెందవద్దని, పునరావాస కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, ఆర్డీఓ నవీన్, సంబంధిత శాఖల అధికారులు, నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి అమ్మ పేరు మీద ఒక మొక్క నాటాలి : డీఈఓ విజయకుమారి

- 'ఏక్ పేడ్ మా కే నామ్' పోస్టర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్, జూన్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి పిలుపునిచ్చారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ లక్ష్యంగా ప్రతి విద్యార్థి, ప్రతి పౌరుడు తమ అమ్మ పేరు మీద ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. పాఠశాలలు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటి వివరాలను ecoclubs.education.gov.in వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని




నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, డీఎస్ఓ షంషీర్, ఎంఈఓ మంజులత తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సమగ్ర సేవలందించేందుకు శాఖల సమన్వయం అవసరం

- భరోసా కేంద్రం కన్వర్జెన్సీ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, జూన్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : మహిళలు, చిన్నారులు మరియు ఇతర బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, న్యాయ సేవా సంస్థలు, చైల్డ్ లైన్, సామాజిక సంక్షేమ శాఖ, సఖి కేంద్రం, స్వచ్ఛంద సంస్థలు (ఎన్‌జీఓలు) తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాధితుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో ఎలాంటి జాప్యం లేకుండా స్పందించాలని, ప్రతి కేసును సున్నితంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల రక్షణకు సంబంధించిన కేసుల్లో శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి




అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి సూచించారు. బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మహబూబ్‌నగర్ జిల్లా భరోసా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కన్వర్జెన్సీ (సమన్వయ) సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో భరోసా కేంద్రంతో అనుసంధానమై పనిచేస్తున్న ప్రతినిధులు పాల్గొన్నారు. మొదటగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా బాధితులకు అందిస్తున్న సేవలు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై వివరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ భరోసా కేంద్రానికి వచ్చే ప్రతి బాధితుడికి అవసరమైన న్యాయ, వైద్య, మానసిక, సామాజిక, పునరావాస సేవలు ఒకే వేదికపై అందేలా అన్ని శ్రీనివాస్, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వర్టికల్ డీఎస్పీ బాలాజీ, సీడబ్ల్యూసీ చైర్మన్ నయీముద్దీన్, పీపీ జాన్, పోలీసు ఇన్‌స్పెక్టర్లు, జేజేబీ సభ్యురాలు గ్రేస్, ఐసీడీఎస్ నర్మద, చైల్డ్‌లైన్ అధికారులు, ఎన్‌జీఓ ప్రతినిధులు, భరోసా కేంద్రం సిబ్బంది, వివిధ శాఖల అధికారులు మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

గద్వాల జూన్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి) :మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ గద్వాల ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి–కమ్–పోక్సో కోర్టు న్యాయమూర్తి వి.శ్రీనివాస్ తీర్పు వెలువరించారు.రాజోలి మండలానికి చెందిన ఓ బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు 2023 జనవరి 31న రాజోలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నిందితుడు బాలికను మాయమాటలతో తన ఇంటికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది.అనంతరం పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.విచారణ సందర్భంగా సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధారించి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించింది.నిందితుడికి శిక్ష పడేలా సమర్థంగా దర్యాప్తు నిర్వహించి,సాక్ష్యాధారాలను కోర్టులో ప్రవేశపెట్టిన పోలీసు అధికారులు,భరోసా కేంద్రం బృందం,ప్రభుత్వ న్యాయవాది,కోర్టు డ్యూటీ సిబ్బందిని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు అభినందించారు.



# రాష్ట్ర నాలుగవ మహా బహిరంగ సభను జయప్రదం చేయండి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 17: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈనెల 20న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు బి.రాజు కోరారు.రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం అలంపూర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట బైకు జాత ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,జిల్లాలో రెండు రోజులపాటు బైకు జాత ద్వారా మహాస




భలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం చేయడం జరుగుతుందని తెలిపారు.మూడు రోజులపాటు జరిగే మహాసభలలో గడిచిన నాలుగేళ్ల పోరాటాన్ని సమీక్షించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు రాష్ట్ర నలుమూలల నుండి 1000 మంది ప్రతినిధులు వస్తున్నారని తెలిపారు.మొదటి రోజు అల్లంపూర్ లో ప్రారంభమైన బైక్ జాత అల్లంపూర్ ఉండవెల్లి మాన పాడు ఇటిక్యాల ఎర్రవల్లి మండలాల మీదుగాకొనసాగుతుందని అన్నారు బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత అధ్యక్షుడు విజయ రాఘవన్ ప్రధాన కార్యదర్శి వెంకట్ వస్తున్నారని.జిల్లాలో ఉన్న ఉపాధి కూలీలు కార్మికులు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనిపిలుపునిచ్చారు.అనంతరం రాష్ట్ర మహాసభల పోస్టర్లు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఆశన్న, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జయన్న, రాఘవేంద్ర యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కార్మికులు చిన్న రాయుడు,పుల్లన్న, బీచుపల్లి,లోకరాజు, అబ్రహం,ప్రభాకర్, రాజశేఖర్,రాముడు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సమైక్య బస్సుకు మంత్రి జూపల్లి కృష్ణారావు శ్రీకారం.

బస్సు నడిపి మహిళలలో ఉత్సాహం నింపిన మంత్రి.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో మహిళా సంఘాల సాధికారతకు ప్రతికగా ఏర్పాటుచే





సిన మహిళా సమైక్య బస్సును రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు జెండా ఊపి, ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు మంత్రికి పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలుకుతూ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి స్వయం ఉపాధి అవకాశాల పెంపు కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఈ బస్సు ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఆకర్షణగా మంత్రి జూపల్లి కృష్ణారావు కొద్దిసేపు స్వయంగా బస్సును నడిపి అక్కడికి వచ్చిన మహిళలు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. మంత్రి బస్సు నడిపిన దృశ్యాలు అందర్నీ ఆకట్టుకోగా మహిళా సంఘం సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థికంగా సామాజికంగా మరింత బలోపేతం కావడానికి ప్రభుత్వం అండగా నిలిచిందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సంఘాల సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు గుర్తింపుగా బచ్చు రామ్‌కు కీలక పదవి

- ఆర్యవైశ్య మహాసభలో బచ్చు రామ్‌కు రాష్ట్ర స్థాయి బాధ్యతలు
- తెలంగాణ మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి

వనపర్తి, జూన్ 17 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బచ్చు రామ్ నియమితులైన సందర్భంగా పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి బచ్చు రామ్‌ను ఘనంగా సన్మానించారు. వనపర్తి పట్టణ అభివృద్ధి, ప్రజాసేవలో బచ్చు రామ్ చేసిన సేవలను వారు కొనియాడారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళల కోసం ఉచిత మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేయడం, సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేసి సమస్య పరిష్కారానికి సహకరించడం అభినందనీయమన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ పథకం ద్వారా వేలాది మందికి లబ్ధి చేకూరేలా అవగాహన కల్పించి, పథకాలను అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా బచ్చు రామ్ గుర్తింపు పొందారని, ఆయన సేవలకు గుర్తింపుగా డాక్టరేట్ అవార్డు కూడా లభించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రజాసేవతో పాటు భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, మాజీ అధ్యక్షుడు మండల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

## మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు

మునగాల, జూన్ 17 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలోని బరాకత్ గూడెం( శ్రీనివాస నగర్) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు హాజరై




విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పాఠ్యపుస్తకాలు విద్యార్థుల విజ్ఞాన వికాసానికి పునాదిగా నిలుస్తాయని, వాటిని జాగ్రత్తగా ఉపయోగించి విద్యలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెవుల బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే అవసరమైన పుస్తకాలు అందించడం వల్ల బోధన, అభ్యాస ప్రక్రియ మరింత సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్యా సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విక్రమ్ రెడ్డి, మేకల మధు తదితరులు పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు ఆనందంగా పుస్తకాలను స్వీకరించి విద్యా సంవత్సరాన్ని ఉత్సాహంగా ప్రారంభించారు.

# మనం స్వచ్ఛంద సంస్థ లో దైద రవీందర్ పుట్టినరోజున అన్నదానం

నార్కట్ పల్లి, జూన్ 17 ( ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గం టి పి సి సి కార్యదర్శి దైద రవీందర్ పుట్టినరోజున ప్రతి నిత్యం నిరుపేదలకు, బాటసారిలకు, నిస్సహాయులకు 100 మందికి పైగా అన్నదానం చేస్తున్నటువంటి మనం స్వచ్ఛంద సంస్థ లో 592 వ రోజున ఘనంగా అన్నదాన



కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ... ఈ సంస్థను ఎన్ని రోజులుగా చూస్తున్నా ప్రతిరోజు కొంతమందికి ఉచిత భోజనం అందించడం చాలా గొప్ప విశేషం అని, భగవంతుని రూపం ఎంతో నిష్ట నిబద్ధత కలిగిన వ్యక్తి దైదనాగరాజు అని కొనియాడారు. ఈ సంస్థకు నేను నా వంతు సహాయ సహకారాలు కూడా అందజేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విక్రమాచారి, గుంటూరు ఈశ్వరరావు పాల్గొన్నారు.

# సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాల లో సర్పంచ్ మౌలిక వసతుల ఏర్పాటు

భువనగిరి,రూరల్ జూన్ 17(ప్రజాజ్యోతి): భువనగిరి మండలం తాజ్ పూర్ సర్పంచ్,ర్యాకల సంతోష శ్రీనివాస్ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమి కొన్నత పాఠశాల లో పునః ప్రారంభ,వేడుకలు,పచ్చ తోరణాలతో పండుగ వాతావరణం లా ముస్తాబు అయిన పాఠశాల, అంగన్వాడీ కేంద్రం,సర్పంచ్ స్వంత ఖర్చులతో పాఠశాల ను పునరుద్ధరణ చేసిన తరువాత





పెరిగిన విద్యార్థుల కొత్త అడ్మిషన్లుపాఠశాల కు సరికొత్త వైభవం.పాఠశాలలు పునః,ప్రారంభం అయిన సందర్భంగా భువనగిరి మండలం లోని తాజ్ పూర్ ప్రభుత్వ పాఠశాల లో సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభ వేడుకలు నిర్వహించడం జరిగింది. తదుపరి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి నూతనంగా మంజూరైన ఆర్ ఓ ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ను ప్రారంభిం చడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రార్ధన,ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలతో పునరుద్దరించామని ప్రత్యేక డిజిటల్ క్లాసులు, తదితర అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకున్న నాణ్యమైన విద్యను వినియోగిం చుకోవాలని విద్యార్థులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సామజిక వేత్త డా,ర్యాకల శ్రీనివాస్, ప్రధానోపా ధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ ఘాలిబ్ బి,యాకుబ్ బొమ్మారపు రామక్రిష్ణ బొమ్మారపు లక్ష్మి బాలరాజ్, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, స్థానిక వార్డు సభ్యులు షేక్ అహ్మద్,ఏఏపీసీ చైర్మన్ వరిగంటి రమ్య,అంగన్వాడీ టీచర్ ఊర్మిళ,ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లి దండ్రులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా భవాని రామలింగేశ్వర స్వామి నూతన ఆలయ శంకుస్థాపన

## దాతల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు

## హాజరైన మర్రిగూడ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు

మర్రిగూడ, జూన్ 17(ప్రజాజ్యోతి ): మండల కేంద్రంలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడింది. గ్రామ దేవాలయాల పునర్నిర్మాణంలో భాగంగా బుధవారం



నాడు శ్రీ స్వయంబు భవాని రామలింగేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణ పనులకు ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు.నూతన ఆలయ నిర్మాణ దాతలు గుమ్మకొండ రజిత మధుసూదన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం దాతల చేతుల మీదుగా నూతన ఆలయ నిర్మాణానికి భూమిపూజ, శంకుస్థాపన మహోత్సవాన్ని ఘనంగా పూర్తి చేశారు.ఈ కార్యక్రమానికి మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్, గ్రామ పెద్దలు గుమ్మకొండ రఘునందన్ రెడ్డి దంపతులు, ప్రముఖ నాయకులు పోనుగోటి విజయరామ రావు, పాల్వాయి అనిల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల యదయ్య గౌడ్, మాస నీలిమ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ బాలయ్య తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు కాకులవరం నరేష్ రెడ్డి, పందుల రాములు గౌడ్, చెరుకు శ్రీరాములు, కొలుకులపల్లి యదయ్య, పోనుగోటి శేఖర్, రాపోలు యాదగిరి, అర్థం వేణు, పల్లె వెంకటయ్యలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్వామివారి శంకుస్థాపన మహోత్సవాన్ని కళ్లారా చూసేందుకు మర్రిగూడ గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి మహిళలు, యువకులు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ పరిసరాలన్నీ భక్తుల జయజయధ్వానాలు, శివనామస్మరణతో మారుమోగాయి. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# సీసీ నాగమ్మపై ఎమ్మెల్యే బాలునాయక్ కు పిర్యాదు

చింతపల్లి జూన్ 17(ప్రజాజ్యోతి) చింతపల్లి మండల మహిళ క్రాంతి(వెలుగు) కార్యాలయంలో సీసీగా విధులు నిర్వహిస్తున్న నాగమ్మను వేరే మండలానికి బదిలీ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు విఓఏల సంగం నుండి పిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళ్తే చింతపల్లి మండలం పీ.కే మల్లెపల్లి గ్రామానికి చెందిన గనిపల్లి మాధవి అదే గ్రామంలో గత 8 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తు సంఘాలను మమేకం చేస్తూ ఎలాంటి అవినికి తావివ్వకుండా పని పనిచేసేది.అయితే గత 8నెలల క్రితం నాంపల్లి మండలం నుండి డిప్టేషన్ మీద సీసీ నాగమ్మ చింతపల్లి మండలానికి రావడం జరిగిందని మాధవి తెలిపింది.వచ్చిన వారం నుండే విఓఏ సంగబంధం నుండి 1.50 లక్షల తన పేరుమీద అప్పుగా తీసుకొని ఇవ్వాలని సీసీ నాగమ్మ డిమాండ్ చేసినట్లు మాధవి తెలిపారు.ఆ డబ్బులు ఇవ్వనందుకే గ్రామంలో తనమీద అవినీతి ఆరోపణలు చేస్తూ గ్రామస్తులను రెచ్చగొట్టి జిల్లా అధికారులకు పిర్యాదు చేసేవిధంగా ప్రేరేపించినట్లు ఎమ్మెల్యే బాలు నాయక్ నాయక్ ముందు కన్నీరు పెట్టుకుంది.వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టాలని డిఆర్డిఏ పీడీ శేఖర్ రెడ్డికి గత నెల 21న పిర్యాదు చేసింది.కానీ తనపై ఎలాంటి విచారణ చేయకుండా తనను విధుల నుండి తొలగించారని కన్నీరుమున్నీరుగా విలపించింది.అయితే ఈ సమస్యపై జిల్లా



అధికారులతో మాట్లాడి పూర్తి విచారణ చేపట్టే విదంగా చూస్తానని విఓ ఏల సంఘానికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విఓఏ సంగం అధ్యక్షుడు జంగయ్య.మేఘ మాల,నిర్మల, శ్రీలత, సరస్వతి, మంజుల,జ్యోతి,గీత,జ్యోతి, తదితర విఓఏలు పాల్గొన్నారు.

# శారాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా పాఠ్యపుస్తకాల పంపిణీ

ఆలేరు జూన్ 17 ప్రజాజ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం లోని శారాజీపేట




ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి రాజ్ గారి ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శారాజీపేట గ్రామ సర్పంచ్ కంతి మధు గ హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ కంతి మధు గారు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, విద్యా వసతులను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని, బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దూడల శ్రీధర్ , పాఠశాల ఉపాధ్యాయులు కాంతారావు, మధు, సంగీత, కృపాకర్ , పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీ నాగమ్మను బదిలీచేయాలని విధులు బహిరణ

చింతపల్లి జూన్ 17(ప్రజాజ్యోతి) సీసీగా విధులు నిర్వహిస్తున్న నాగమ్మను వేరే మండలానికి



బదిలీ చేయాలని ఏపిఎం నర్సింహకు విఓఏల సంగం నుండి వినతిపత్రం అందజేశి వీధులు బహిష్కరించారు.చింతపల్లి ఇందిరా క్రాంతి(వెలుగు) కార్యాలయంలో సీసీగా విధులు నిరవహిస్తున్న నాగమ్మ బదిలీపై జిల్లా వ్యాప్తంగా చర్చ మొదలైంది. ఎనిమిది నెలల క్రితమే చింతపల్లి మండలానికి వచ్చిన సీసీని చూసి విఓఏలు భయభ్రాంతులకు గురవుతున్నట్లు ఆ సంగం అధ్యక్షుడు జంగయ్య తెలిపారు.ఇప్పటికే పీ.కే మల్లెపల్లి గ్రామానికి చెందిన గనిపల్లి మాధవిని విఓఏ విధుల నుండి తొలిగించే విధంగా గ్రామస్తులను ప్రేరేపించినట్లు మండిపడ్డారు.అదే సమస్యపై ఇప్పుడు సీసీ నాగమ్మను మండలం నుండి మార్చక మరో క్లస్టర్ కి మార్చడంతో ఇంకా భయాందోళనకు గురవుతున్నట్లు చెప్పుకొచ్చారు.ఇక సీసీ నాగమ్మను చింతపల్లి మండలం నుండి ఆమె రెగ్లర్ పోస్టింగ్ అయిన పెద్దవూరకు బదిలీ చేయాలని ఏపిఎం నరసింహకు వినతిపత్రం అందజేసి విధులను బహిష్కరించారు.సీసీ నాగమ్మను మండలం నుండి బదిలీ చేసేవరకు విధులకు హాజరు కాబోమని ఎపిఎం నర్సింహకు తెలిపారు.ఈ కార్యక్రమంలో విఓఏల యూనియన్ అధ్యక్షుడు జంగయ్య, మేఘమాల,శ్రీలత, మంజుల,గీత,జ్యోతి.ఎన్.జ్యోతి, సరస్వతి, బేబీ, సరిత,సింధు తదితరులు పాల్గొన్నారు.

# సోకులు ఎక్కువ పనులు తక్కువ

ఆలేరు జూన్ 17 ప్రజా జ్యోతి ఆలేరు నియోజకవర్గం లో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నడుస్తుందా లేక ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాజ్యాంగం నడుస్తుందా అని ఎమ్మెల్యేకు సోకులు ఎక్కువగా ఉన్నాయి పనులు తక్కువగా ఉన్నాయని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో సీలింగ్ భూములను కూడా వదిలిపెట్టడం లేదని హేళన చేశారు. నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేసి గెలిపించడం ఆ నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఆలేరు నియోజకవ



ర్గానికి 1500 కోట్లు విడుదల చేశామని చెప్పి ఇంత ఖర్చు చేశారు అని ఎవరికైనా తెలుసా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో విడుదలైన పనులు మాత్రమే అక్కడక్కడ జరుగుతున్నాయని ఎందుకు నిలిచిపోయాయని అడుగుతే నిధులు లేవని కాంట్రాక్టర్లు చెప్తున్నారన్నారు. ఎక్కడైనా రోడ్లు వేశారా పనులు మొదలుపెట్టి పూర్తి చేశామని చెప్పడానికి మీరు సిద్ధంగా ఉన్నారా అన్నారు. ఆలేరు మండలం, కొలనుపాక గ్రామానికి సెంట్రల్ లైట్ కానీ ఆలేరు పట్టణంలో డబల్ రోడ్డు గాని ఇంతవరకు మొదలు పెట్టలేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతుందా ఇంతవరకు ఏ ఒక పని మొదలు పెట్టలేదు అన్నారు. ఇక్కడ ఉన్న స్థానిక ఎమ్మెల్యే తోపాటు కార్యకర్తలు కూడా ఆలేరు నియోజకవర్గానికి ఏమి చేయాలి అనే అంశంపై మాట్లాడుకోవాలన్నారు. ఆలేరు నియోజకవర్గానికి బాసు ఎవరూ లేరన్నారు. ప్రజలే నియోజకవర్గానికి బాసులు అన్నారు. ప్రజలకు అనుకూలంగా పరిపాలన కొనసాగించాలన్నారు. రాష్ట్రంలో అందరి సర్పంచులకు సమానంగా నిధులు కేటాయించాలన్నారు. నియోజకవర్గంలో డ్రగ్స్ ఎక్కువగా యువత తీసుకుంటున్నారన్నారు. దానిని అరికట్టే ప్రయత్నం ప్రభుత్వం చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ మల్లేశం, కౌన్సిలర్ శివ, సర్పంచ్ నరసయ్య, మాజీ కౌన్సిలర్ రాములు, మాజీ జిల్లా డైరెక్టర్ బాలస్వామి, బిక్షపతి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షునిగా సయ్యద్ నయీమ్ అహ్మద్

నార్కట్ పల్లి, జూన్ 17 ( ప్రజా జ్యోతి): తెలంగాణ ఉద్యమకారుల వేదిక( టి యు వి) కు మలిదశ ఉద్యమకారులు సయ్యద్ నహీం అమ్మద్ నార్కట్ పల్లిని నియమించారు. సయ్యద్ నయీమ్ అహ్మద్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికకు నియమించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ. . తెల ంగాణ లో నిజమైన తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిజమైన ఉద్యమకారులకు అమలు చేసేంతవరకు పోరాడాలని అన్నారు.



# యాప్ ద్వారానే యూరియా బుకింగ్..

భూదాన్ పోచంపల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి): మండల రైతులకు యూరియా ఎరువుల సరఫరాను మరింత పారదర్శకంగా, సులభంగా అందించేందుకు వ్యవసాయ శాఖ కొత్త విధానాన్ని అమలు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఏ. శైలజ తెలిపారు. ఈ నెల జూన్ 18, 2026 నుంచి మండలంలో యూరియా ఎరువులు "యూరియా బుకింగ్" యాప్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. రైతులు తమ అవసరమైన యూరియా ఎరువును ముందుగానే అధికారిక యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం ఆ రోజు బుకింగ్ సమయం, పంపిణీ కేంద్రాల వివరాలను మండల వ్యవసాయ శాఖ యాప్ ద్వారా తెలియజేస్తుందని చెప్పారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ప్రతిరోజూ తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉంచుతున్నామని, సరఫరాలో ఎలాంటి కొరత ఉండదని స్పష్టం చేశారు. యూరియా అందుబాటులో ఉండదనే ఆందోళన అవసరం లేదని, ప్రభుత్వం మండలానికి తగినంత ఎరువును సరఫరా చేస్తోందని పేర్కొన్నారు. ఎరువుల పంపిణీ సజావుగా సాగేందుకు ప్రతి రైతు తప్పనిసరిగా యాప్ ద్వారానే బుకింగ్ చేసుకోవాలని కోరారు.

యాప్ వినియోగంలో ఏవైనా సాంకేతిక సమస్యలు లేదా సందేహాలు ఉంటే పోచంపల్లి మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. రైతుల ఆర్థిక ప్రయోజనాలు, పంటల ఉత్పాదకతను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ సేవలు అందిస్తోందని, రైతుల సహకారంతో యూరియా పంపిణీ మరింత సమర్థవంతంగా జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి ఏ. శైలజ తెలిపారు.

# రైతుల గోడు వినండి.. నాలుగు రోజుల్లోనే ధాన్యం కొనుగోలు పూర్తి చేయండి

## – సిపిఎం డిమాండ్

భూదాన్ పోచంపల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి): మండలంలోని భీమనపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను నాలుగు రోజుల్లోగా పూర్తి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో భీమనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో రైతులు వరి ధాన్యం పోసి రెండు నెలలు గడిచినా ఇప్పటికీ కేవలం 50 శాతం



మాత్రమే కొనుగోలు జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు 35 వేల బస్తాలు మాత్రమే కొనుగోలు చేయగా, మరో 30 వేల బస్తాలు కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి మొలకెత్తే ప్రమాదం ఉందని, కొనుగోలు చేస్తారా లేదా అనే ఆందోళనలో రైతులు ఉన్నారని పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే వెంటనే జోక్యం చేసుకుని, నాలుగు రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యుడు కలుకూరి బిక్షపతి, శాఖ కార్యదర్శి గూని మల్లేష్, నాయకులు ఉప్పునూతల యాదగిరి, రైతులు సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, సింగం నరేష్, బుచ్చిరెడ్డి, ఇందిరమ్మ, ప్రశాంత్, సాయిలు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కర్సం మోహన్ మరణం బాధాకరం

**● ఎమ్మెల్యే డా ఆర్ భూపతి రెడ్డి**



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) జూన్. 17**
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందినమాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు కర్సం మోహన్ అకాల మరణం పార్టీకి తీరని లోటులి మోహన్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ తెలంగాణ ఉ ద్యమకారుడు కర్సం మోహన్ అకాల మరణం పార్టీకి తీరని లోటని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి విచారం వ్యక్తం చేశారు.



బుధవారం గ్రామంలో జరిగిన మోహన్ అంత్యక్రియల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతకుముందు వారి నివాసం వద్ద మోహన్ పార్థివదేహం వద్ద పూల మాలను వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి.. ప్రగాఢ సానుభూతి తెలిపారు.పార్టీలో చురుకుగా ఉ ండే మోహన్ అకాల మరణం తనను కలచివేసిందన్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, నాయకులు బాల్ రాజు, ఉమ్మాజి నరేష్, బోర్గం శ్రీనివాస్, కాస్ప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందల్వాయి నూతన చైర్మన్గా ఎస్ కే రియాజ్

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్. 17**
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎస్ కే రియాజును ఎన్నుకోవడం అయినది ఉపాధ్యక్షులుగా మూడేగామ సాయిలు. క్యాషియర్ గా తేలు రాములు. గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ ఎన్నికల్లో గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నికైన ఎస్ కే రియాజ్ మాట్లాడుతూ. తనపై గ్రామ ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయగలరని అన్నారు గ్రామ ప్రజలు సంక్షేమం కొరకు అంకిత భావంతో పనిచేస్తానని అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని రియాజ్ తెలిపారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సేవలు అందిస్తానని ప్రజల సమస్యలు పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని రియాజ్ అన్నారు. అనంతరం ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడిన మూడేగా సాయిలు గ్రామ ప్రజలకు అభివాదాలు చేస్తూ. శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ గంగమని గంగారం మాట్లాడుతూ ఏ చైర్మన్ వచ్చినా ఎవరొచ్చినా ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన అన్నారు ఉప్పసర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలైనా వీడీసీ సభ్యులు ముందుండి





నడిపించాలని శ్రీనివాస్ అన్నారు సంవత్సరంలో జరిగే ప్రతి పనిలో ముందుండి మీ వంతు కృషి అందించాలని శ్రీనివాస్ అన్నారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడ్డ కార్యవర్గ సభ్యులు క్యాషియర్ తేలు రాములు. మంగలి భూమేష్. ఎడిపల్లి నడిపి సాయిలు. బండి సుదర్శన్. తుమ్మల సత్యం. సాకలి పెద్ద సాయిలు. బాగిర్తి నారాయణ. ఈ నడిపి సాయిలు. ఎండి అమీనుద్దీన్ షేక్ ఖాదర్ పాషా కే గణేష్ మాణిక్యం. నావల్ల గంగాధర్ బుట్టి గంగాధర్ దాసరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## సత్యవ్వ కుటుంబానికి ధైర్యం
# చెప్పిన మాజీ మంత్రి ముండ వెంకటేశ్వరరావు

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్. 17**
ఇందల్వాయి మండల కేంద్రంలోని దూసగం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నీరెడ్డి సత్యవ్వ తల్లి గత నెలలో వడదెబ్బ కారణంగా మృతి చెందిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో ఆమె కుటుంబ సభ్యులను మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు ఉప సర్పంచ్ జరుగు రవి తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యం కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమైన విషయమని అయితే అధైర్య పడకుండా ముందుకు సాగాలని ఆయన ఓదార్పు పలికారు. అనంతరం మాజీ మంత్రి మండల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు బాధిత కుటుంబాలకు అండగా ఉ ంటుందని తెలిపారు. సత్య కుటుంబానికి



అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వం సంక్షేమ పథకాలు ద్వారా కుటుంబానికి అందాల్సిన ప్రయోజనాల అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బొక్క గంగాధర్ జ్యోతి ఉ పసర్పంచ్ రవి స్థానిక నాయకులు పాల్గొన్నారు

# గన్నారం గ్రామానికి రెండు మహిళా భవనాలు మంజూరు

**ఇందల్వాయి (ప్రజా జ్యోతి) జూన్. 17**
ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రెండు మహిళా భవనాలు మంజూరు కావడం పట్ల డ్వాక్రా మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఒక్కో భవనానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని అన్నారు. మహిళలను గుర్తుంచుకొని వారికి ఉపయోగపడే విధంగా మహిళా భవనాలను మంజూరు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.ఈ భవనాల మంజూరుకు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి చేసిన కృషి, సహాయ సహకారాలు ఎంతో కీలకమని తెలిపారు. అలాగే మండల అధ్యక్షురాలు, ఏపీఎం, సీసీలు మరియు సంబంధిత అధికారుల కృషి ఫలితంగానే ఈ నిధులు



మంజూరయ్యాయని అన్నారు. గ్రామ మహిళల అభివృద్ధికి ఈ భవనాలు ఎంతో ఉ పయోగపడతాయని, మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇవి దోహదపడతాయని డ్వాక్రా మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ సంఘం అధ్యక్షురాలు పాల్గొన్నవారు ఉప సర్పంచ్ వెంకట్ పంచాయతీ సెక్రెటరీ శ్వేత ఏఈ కిరణ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డ్ నెంబర్లు మహేష్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రాజన్న రమాకాంత్ కుమ్మరి సాయిలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# పారేడ్పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

**● లబ్ధిదారులకు శాలువాలతో సత్కారం**

**పిట్లం జూన్ 17 ప్రజా జ్యోతి**
పిట్లం మండలంలోని పారేడ్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిట్లం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మెగావత్ రవీందర్, సీనియర్ నాయకుడు అడ్వకేట్ రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం నాయకులు



మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పేదల గృహస్వప్నం నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూమయ్య, హనుమాన్లు, శ్రీను నాయక్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ అండదండలే
# రైతులకు తోవ లేకుండా చేస్తున్న నాయకులు

**● అధికారుల అండదండలతోనే సాగునీటి కాలువలను కబ్జా పట్టించుకోని అధికారులు**
**● మరికొన్ని ప్రాంతాల్లో సాగునీటి కాలువలను మురికి కూపాలుగా మారుస్తున్న వైనం**

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )జూన్ 17**
ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి పెద్ద చెరువు నుండి వచ్చే సాగునీటి కాలువలను కొన్ని గ్రామాలలో కబ్జా చేస్తూ కొన్ని ప్రాంతాల్లో మురికి కాలువలుగా.. మరికొన్ని ప్రాంతాల్లో సాగునీటి కాలువనే 12 పిట్ల రోడ్డుగా మలుచుకుంటున్నారు, ఈ మేరకు ఇందల్వాయి మండలంలోని తీర్మాన్ పల్లి గ్రామంలో గత కొన్ని దశాబ్దాలుగా సాగునీటి కోసం ఏర్పాటుచేసిన కాలువలను పాలకులు అధికారుల మద్దతుతో యదేచ్ఛగా కాలువల కబ్జాకు పాల్పడుతున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు, దీనిపై స్థానిక తహసిల్దార్ తో పాటు పోలీసులకు జిల్లా కలెక్టర్కు సమాచారం అందించిన కనీస స్పందన లేదని మండల ప్రజలు, ముఖ్యంగా తిరుమనపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు, పట్ట పగలు నల్ల మట్టితో రోడ్డును తడిపించేలా సాగునీటి కాలువను పూడ్చివేస్తున్న అటువైపు కన్నెత్తి చూడని అధికారుల తీరుపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, అటువైపు ప్రజాప్రతినిధుల అండదండలు భూములు ఉండడమే దీనికి నిదర్శమని పలువురు ఆరోపణలు చేస్తున్నారు, అయినా స్థానిక తహసిల్దార్ బాలయ్య కనీసం సంఘటన స్థలానికి వెళ్లకుండానే నిర్లక్ష్య సమాధానాలు చెప్తున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు, దశాబ్దాల క్రితం ఇందల్వాయి పెద్ద చెరువు నుండి సుమారుగా ఏడు గ్రామాలకు సాగునీరు అందలేదని గుర్తు చేశారు, అలాంటి



సాపు నీరు కోసం ఏర్పాటుచేసిన మాటు కాలువలను ప్రస్తుత పాలకులు అధికారులు కుమ్మక్కై కబ్జాలు చేస్తూ తమ తమ సొంత పొలాలకు రోడ్డుగా మార్చుకుంటున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై పలువురు అసంతృప్తి చేస్తున్నారు, అధికారులు ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల అవసరాల మేరకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపాల్ రెడ్డి అధికారులను ఆదేశిస్తున్న ఆచరణలో మాత్రం కొనసాగరం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు మాటు కాలువను కబ్జా చేసి రోడ్డుగా మలిచిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు, అట్టి జెసిబి ని ట్రాక్టర్లను సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు...

# యూరియా యాప్‌తో రైతులకు మేలు

**● వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వర్**

**ఎడపల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ రైతులకు ఎంతో ప్రయోజనకరంగా మారిందని ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వర్ తెలిపారు. యాప్ ద్వారా రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను సులభంగా బుక్ చేసుకొని యూరియా ను పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. మండలంలో వానాకాలం 2026 సీజన్‌కు 12,500 ఎకరాల సాగుకు సుమారు 25 వేల యూరియా బస్తాలు అవసరమవుతాయని, ఇప్పటి వరకు రైతులు యాప్ ద్వారా 14,949 బస్తాలను బుక్ చేసుకుని తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ఆండ్రాయిడ్ ఫోన్ కలిగిన రైతులు ఇంటి వద్ద నుంచే యాప్ ద్వారా బుకింగ్ చేసుకుంటుండగా, సాధారణ ఫోన్లు కలిగిన రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు), వ్యవసాయ శాఖ సిబ్బంది,



సహకార సంఘాల ప్రతినిధులు, ప్రైవేటు డీలర్లు మరియు యాప్ వినియోగం తెలిసిన రైతులు సహకరిస్తున్నారని తెలిపారు. యాప్ వినియోగంలో వంద మందిలో ఒకరు లేదా ఇద్దరికి మాత్రమే సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని, అలాంటి సమస్యలను వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే పరిష్కరిస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం మండలంలో రెండో విడత యూరియా పంపిణీ కొనసాగుతోందని, శాస్త్రవేత్తల సూచనల మేరకు ఎకరానికి రెండు బస్తాల చొప్పున శాస్త్రీయంగా పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. అధికంగా యూరియా, రసాయన ఎరువుల వినియోగం వల్ల భూమిలో కర్బన శాతం తగ్గి నీటిని నిల్వ ఉంచే సామర్థ్యం దెబ్బతింటుందని రామేశ్వర్ తెలిపారు. భూమిలో కనీసం ఐదు శాతం కర్బన శాతం ఉండాల్సి ఉ ండగా ప్రస్తుతం అది మూడు నుంచి ఐదు శాతం మధ్యే ఉందని పేర్కొన్నారు. కర్బన శాతం మరింత తగ్గితే భూమి సారవంతత కోల్పోయి పంటల దిగుబడులు ప్రభావితమవుతాయని హెచ్చరించారు. రైతుల శ్రేయస్సు, భూముల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగానే ప్రభుత్వం యూరియా యాప్ విధానాన్ని అమలు చేస్తోందని, రైతులు కూడా సహకరించి యాప్ ద్వారానే యూరియా కొనుగోలు చేస్తున్నారని, దీంతో రైతులు సంతృప్తిగా ఉన్నారని ఆయన తెలిపారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో
# ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ఏర్పాటు చేయాలి

**● యూనివర్సిటీ కార్యదర్శి సమీర్**

**డిచ్‌పల్లి (ప్రజా జ్యోతి)జూన్ 17**
ఈ సందర్భంగా యూనివర్స్ కార్యదర్శి సమీర్ మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఫార్మసీ కళాశాల లేకపోవడంతో దీఫూజ పూర్తి చేసిన వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూర మవుతున్నారు. ;.Pharmacy చదవాలంటే 250-350 కి.మీ దూరం వెళ్లి ప్రైవేట్ కళాశాలల్లో లక్షల ఫీజులు చెల్లించాల్సి వస్తోంది. ఇది గ్రామీణ, వెనుకబడిన విద్యార్థులకు పెను భారంగా మారింది" అని తెలిపారు.విద్యార్థుల సమస్యపై స్థానిక కాంగ్రెస్ నేతలను పలుమార్లు కలిసి వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి స్పందన లేదు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటం సరికాదు.



తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రధాన క్యాంపస్‌లో ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ముందు ప్లకార్డు ప్రదర్శించడం జరిగింది.

ప్రభుత్వం వెంటనే స్పందించి, 2026-27 విద్యా సంవత్సరం నుండి తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ప్రారంభించేలా +.ా జారీ చేయాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి అనిల్ నాయకులు పవన్, మహేష్, సిద్ధు, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా
# బాధ్యతలు చేపట్టిన బండి విజయ్



**బీర్కూర్, జూన్ 17 (ప్రజా జ్యోతి):** బీర్కూర్ మండలానికి నూతనంగా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బండి విజయ్‌ను బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు గ్రామాల్లో సంచరించే గోవులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించే అంశంపై చర్చించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బండి విజయ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సితలే రమేష్, సీనియర్ లయన్ సభ్యులు ఎం.ఏ. రషీద్, మేకల విఠల్, కిషోర్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మక్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

**● సర్పంచ్ గుర్రాల లక్ష్మి ఉప సర్పంచ్ గొర్రె పరమేశ్వర్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం ● విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి**
**● సర్పంచ్ గుర్రాల లక్ష్మికొత్త విద్యా సంవత్సరంలో ఉత్సాహంగా ప్రారంభమైన విద్యా కార్యక్రమాలు ● విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన ప్రజాప్రతినిధులు**

**కామారెడ్డి మండలం తిమ్మక్ పల్లి:**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తిమ్మక్‌పల్లి గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి అన్నారు. కొత్త విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని తిమ్మక్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాన్ని తీర్చిదిద్దేది విద్య మాత్రమేనని, ప్రభుత్వం అందిస్తున్న ఉ చిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి చదువులో రాణించాలని సూచించారు. నేటి చిన్నారులే రేపటి భారత భవిష్యత్తని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా నాణ్యమైన బోధన, మెరుగైన మౌలిక సదుపాయాలు, డిజిటల్ విద్య, పరిశుభ్రమైన తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు వంటి అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు.ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్ మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. విద్యార్థులు సమయపాలన, క్రమశిక్షణతో చదువుకుని ఉ పాధ్యాయుల సూచనలను పాటిస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధన కోసం కృషి చేయాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, కొత్త విద్యా సంవత్సరంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను మొదటి రోజే అందించడం వల్ల చదువుపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. ప్రతి ఉ పాధ్యాయుడు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేందుకు కృషి చేస్తున్నారని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరై పాఠ్యపుస్తకాలను సక్రమంగా వినియోగించుకుని విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఉ పాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు వివిధ వినూత్న బోధనా పద్ధతులను అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నైతిక విలువల బోధనకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్, గ్రామ పాలకవర్గ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి, వాటిని జాగ్రత్తగా సంరక్షించుకుంటూ క్రమం తప్పకుండా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కొత్త పుస్తకాలను అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేయగా, తల్లిదండ్రులు ప్రభుత్వం అందిస్తున్న విద్యా సౌకర్యాలను అభినందించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, ఉ పాధ్యాయులు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, తిమ్మక్‌పల్లి పాఠశాల జిల్లాలో ఆదర్శ పాఠశాలగా నిలవాలని ఆకాంక్షించారు.





# తలపెట్టిన పనులన్నీ విజయం సాధించాలి

● గృహప్రవేశంలో రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి

**మెదక్ (ప్రజాజ్యోతి) పాపన్నపేట జూన్ 17:** ఎన్నాళ్లుగానో వేచి వేచి... మీ సొంత ఇంటి కలలు నెరవేర్చుకున్న వేళ... నూతన గృహం లో తలపెట్టిన అన్ని పనులతో విజయం సాధించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి ఆకాంక్షించారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం రామతీర్థం గ్రామంలో దేవరింటి పార్వతమ్మ--శేఖరప్ప దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం





బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గృహ యజమానులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, నూతన గృహంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ సర్పంచ్ సాయిరెడ్డి తండ్రి మాణిక్యరెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా సాయిరెడ్డితో మాట్లాడి మాణిక్యరెడ్డి ఆరోగ్య పరిస్థితిని, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని సూచిస్తూ మనోధైర్యాన్ని కల్పించారు.





త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్,రామతీర్థం సర్పంచ్ సాయి రెడ్డి,మాజీ సర్పంచులు బాబా గౌడ్,దుర్గయ్య, గురుమూర్తి గౌడ్, లింగా రెడ్డి, శ్రీనాథ్ రావు,నాయకులు శ్రీనివాస్, నవీన్,స్వామి, చంద్రమోహన్ గౌడ్,వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నల్లమట్టి అక్రమ రవాణా: మూడు ట్రాక్టర్ల పట్టివేత

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నల్లమట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను మంగళవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రంజిత్‌రెడ్డి బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తుజాల్‌పూర్ చెరువు నుంచి పొరుగున ఉన్న శివంపేట మండలం కొత్తపేటలోని ఇటుక బట్టీలకు కొందరు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పట్టుబడిన మూడు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు



తరలించి, కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. తహసీల్దార్ నివేదిక ఆధారంగా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన తహసీల్దార్ కృష్ణ

**కౌడిపల్లి ప్రజా జ్యోతి, జూన్ 17:** కౌడిపల్లి మండల పరిధిలోని శేరితండ గ్రామపంచాయతీ లో కోర్రతండాలో నునావత్ సుశీల మాన్సింగ్ ఇందిరమ్మ ఇంటిని మంగళవారం తహసీల్దార్ కృష్ణ, జిల్లా సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, స్థానిక సర్పంచ్ గణేష్ నాయక్ సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు గృహ సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం గృహ యజమాని అతిధులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుర్మ లక్ష్మణ్ దేవేందర్ మురళి నాయక్ మురళి నాయక్ గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.







## కృత్రిమ మేధస్సుతో
# సాగు రంగానికి ఉజ్వల భవిష్యత్తు

● ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి దండ రాజిరెడ్డి

**ములుగు, జూన్ 17 (ప్రజా జ్యోతి)** సాగు రంగానికి రాబోయే రోజుల్లో కృత్రిమ మేధస్సుతో ఉజ్వల భవిష్యత్తు ఉండబోతుందని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి డా,దండ రాజిరెడ్డి పేర్కొన్నారు.దేశ రాజధాని కొత్త ఢిల్లీలో ×ూాూ= ఆధ్వర్యంలో జస్ట్ అగ్రికల్చర్ సౌజన్యంతో జరిగిన ఆగ్రోవిజన్ 2.0 అనే అంశంపై రెండు వారాల అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.కృత్రిమ మేధా ఆధారిత సాగు,సాంకేతికత,స్మార్ట్ నైపుణ్యాలు,ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలకు లాభసాటి సాగుకు ఎంతో అవసరం అన్నారు.వ్యవసాయం మానవజాతి పురాతన శాస్త్రమైనప్పటికీ నేడు ఇది అత్యంత పెద్ద మార్పులు ఎదుర్కొంటుందని,కృత్రిమ మేధస్సు (ూ×) రైతులను భర్తీ చేయడం కాదు వారిని శక్తివంతం చేయడం వర్షాపాతం అంచనా పంట వ్యాధుల నిర్ధారణ ఎరువుల వినియోగం వంటి అంశాల్లో(ూ×)రైతులకు ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని,స్మార్ట్ సిల్ప్ విప్లవ యంత్రాలకే పరిమితం కాకుండా యువతకు శిక్షణ ఇవ్వడం ఎక్స్టెన్షన్ అధికారులు సాగును తీర్చిదిద్దడం ద్వారా స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.ఏరో ఫోనిక్స్,ప్రేసీషన్ ఇరిగేషన్,డ్రోన్లు బయోచార్ వంటి సాంకేతికతలు వ్యవసాయాన్ని కొత్త దిశలో తీసుకు వెళ్తున్నాయని,ఆహార భద్రత సరిహద్దులు లేని అంశమని,భారత్,ఆఫ్రికా,ఆసియా,యూరప్ దేశాల మధ్య జ్ఞానం మరియు వాణిజ్య మార్గాలు ఏర్పాడాలని సూచించారు.వ్యవసాయాన్ని ఉపాధిగా కాకుండా వ్యాపారంగా చూడాలని,ఆవిష్కరణల ద్వారా సంపద సృష్టించాలని పిలుపునిచ్చారు.రోజురోజుకు కాలమాన మార్పులు సవాలు విసురుతున్నాయని,అందువల్ల(ూ×) ఆచరిత వ్యవసాయ వనరులను సమర్థవంతంగా వినియోగించి వ్యర్థాలను తగ్గించి గ్రీన్ ప్లానెట్ నిర్మించడంలో సహకారం అందిస్తుందని ఉపకుల పతి రాజిరెడ్డి తెలిపారు.ఆగ్రోవిజన్ 2.0 కేవలం శిక్షణ కార్యక్రమం కాదు,ఇది ఉద్యమం అని,సాంకేతికత విత్తనాలను నాటడం,జ్ఞానంతో వాటిని పోషించడం,సమగ్ర సాగు అభివృద్ధి అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



# అయ్యప్ప ఆలయ అభివృద్ధికి రూ.2.11 లక్షల విరాళం

● అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలకు సుఖశాంతులు కలగాలి
● అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ● వైభవంగా రజోత్సవ వేడుకలు

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 17:** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆకాంక్షించారు.మెదక్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకల్లో బుధవారం పాల్గొన్న ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ..ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువతలో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంచుతాయని అన్నారు. అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు.అనంతరం ఆలయ అర్చకులు వైద్యరాజు పంతులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన ఆలయ అభివృద్ధి కోసం రూ.2 లక్షల 11 వేల నగదు విరాళాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు అక్కిరెడ్డి. కృష్ణారెడ్డి, మాణిక్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లుబట్టి.ఉదయ్‌కుమార్, దీపక్ కుమార్, కాజా సోయల్ మొహెద్దీన్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు సాంగు. స్వామి, చంద్రమోహన్ గౌడ్, మాయ మల్లేశం, జగదీష్, ఇందాద్, సాయి, ఇస్మాయిల్, గంజి నవీన్, ప్రసాద్,కిరణ్ గౌడ్, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.









# యూరియా పంపిణీలో మొబైల్ యాప్ విధానాన్ని రద్దు చేయాలి

● పాత విధానంలోనే రైతులకు యూరియా అందించాలి ● రైతు రక్షణ వేదిక అధ్యక్షులు అందె ప్రవీణ్

**మిరుదొడ్డి, జూన్ 17,( ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం అమలు చేస్తున్న యూరియా పంపిణీ మొబైల్ యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న పాత విధానంలోనే రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని రైతు రక్షణ వేదిక అధ్యక్షుడు అందె ప్రవీణ్ డిమాండ్ చేశారు. బుధవారం మిడిదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల అవసరాలు, గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఈ విధానాన్ని అమలు చేయడం వల్ల చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ అనేక మంది రైతులకు స్మార్ట్‌ఫోన్లు అందుబాటులో లేవని, స్మార్ట్‌ఫోన్ ఉన్న రైతులకు కూడా యాప్ వినియోగంపై పూర్తి అవగాహన లేకపోవడం వల్ల నమోదు ప్రక్రియలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. యాప్ ద్వారా బుకింగ్ చేసిన రైతులు ఎరువుల దుకాణాలకు చేరుకునేలోపే యూరియా నిల్వలు పూర్తవుతున్నాయని, దీంతో రైతులు పలుమార్లు దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు కీలక దశలో ఉన్న నేపథ్యంలో యూరియా కొరత రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు. పంటల ఎదుగుదలకు అత్యంత అవసరమైన యూరియా సకాలంలో అందకపోతే దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులకు ఎలాంటి సాంకేతిక అవరోధాలు లేకుండా సులభతరంగా యూరియా అందేలా పంపిణీ వ్యవస్థను ప్రభుత్వం పునరుద్ధరించాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే యూరియాను ఇతర రాష్ట్రాలకు తరలించే ముందు రాష్ట్ర రైతుల అవసరాలను పూర్తిగా తీర్చేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు అవసరమైన మేర యూరియా నిల్వలను కేటాయించి, ఎరువుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం యూరియా మొబైల్ యాప్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, పాత విధానంలోనే పంపిణీ చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రానికి సమృద్ధిగా యూరియా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రైతు సంక్షేమమే దేశ సంక్షేమానికి పునాదని, రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జక్కుల రాజయ్య, నిమ్మ నితిన్, దార స్వామి, శంకర్, రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# బయోమైనింగ్‌తో చెత్త వ్యర్థాలకు చెక్

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ పురపాలక సంఘం పరిధిలోని డంపింగ్ యార్డులో ఆరేళ్లుగా పేరుకుపోయిన చెత్త గుట్టలకు ఎట్టకేలకు మోక్షం కలగనుంది. ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా పాత చెత్తను శాస్త్రీయ పద్ధతిలో తొలగించేందుకు మున్సిపల్ అధికారులు బయో మైనింగ్ ప్రక్రియను చేపట్టారు. ఇందుకు అవసరమైన భారీ యంత్రాలను సంబంధిత ఏజెన్సీ బుధవారం నర్సాపూర్‌కు తీసుకువచ్చింది. డంపింగ్ యార్డులో ఈ యంత్రాల ఏర్పాటును మున్సిపల్ కమిషనర్ సాయికుమార్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. బయో మైనింగ్ పద్ధతి ద్వారా ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్తను ప్రాసెస్ చేసి బయో సాయిల్ ఇతర వ్యర్థాలుగా వేరు చేస్తామన్నారు. అనంతరం ఆ వ్యర్థాలను సిమెంట్ కర్మాగారాలకు తరలించడం ద్వారా డంపింగ్ యార్డు పూర్తిగా శుభ్రపడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ శ్రీకాంత్, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళి, వార్డు అధికారి ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## పుష్కలంగా యూరియా నిల్వలు

● మండల వ్యవసాయ అధికారిణి దీపిక

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మండలంలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, రైతులు వదంతులు నమ్మి ముందస్తు కొనుగోళ్లకు ఎగబడవద్దని మండల వ్యవసాయ అధికారిణి దీపిక స్పష్టం చేస్తూ, బుధవారం ప్రకటన విడుదల చేశారు. గతేడాది ఎదురైన చేదు అనుభవాల దృష్ట్యా.. ఈసారి ఎరువు దొరకదనే అపోహతో రైతులు ముందుగానే కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు కేవలం 78 మెట్రిక్ టన్నుల విక్రయాలు జరగ్గా, ఈసారి ఏకంగా మూడున్నర రెట్లు పెరిగి 282 టన్నుల అమ్మకాలు జరిగినట్లు వివరించారు. ప్రస్తుతం మండలంలో 20 టన్నుల బఫర్ స్టాక్ అందుబాటులో ఉందన్నారు. రైతులు భయాందోళనలకు గురికాకుండా ఇంటి నుంచే మొబైల్ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకోవాలని ఏఓ సూచించారు.

# యూరియా యాప్‌తో దగా

● యూరియా యాప్‌తో రైతులకు కష్టాలు ● షాపుల్లో స్టాక్ ఉన్నా.. యాప్‌లో 'జీరో'! ● అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ రైతుల ఆరోపణలు

**కొండపాక, జూన్ 17:( ప్రజా జ్యోతి):-** కొండపాక మండలంలోని రైతులు యూరియా ఎరువుల కొనుగోలులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన యూరియా బుకింగ్ యాప్ రైతులకు సౌలభ్యం కల్పించాల్సి ఉండగా, ప్రస్తుతం సమస్యలకు కారణమవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎరువుల దుకాణాల్లో యూరియా నిల్వలు ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, ఆన్‌లైన్ యాప్‌లో మాత్రం స్టాక్ 'సున్నా'గా చూపిస్తోందని రైతులు చెబుతున్నారు. దీంతో యాప్ ద్వారా బుకింగ్ చేసుకునేందుకు ప్రయత్నించిన రైతులు అయోమయానికి గురవుతున్నారు.రైతుల కథనం ప్రకారం, ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు యాప్ ప్రారంభమైనప్పటికీ, అందులో యూరియా స్టాక్ వివరాలు కనిపించలేదని తెలిపారు. యాప్‌లో స్టాక్ లేకపోవడంతో అధికారికంగా కొనుగోలు చేసే అవకాశం లేకుండా పోయిందని వాపోతున్నారు.ఇదే పరిస్థితిని కొందరు ఎరువుల వ్యాపారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. యాప్‌లో స్టాక్ లేదనే కారణంతో యూరియాను అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను దోచుకుంటున్నారని అంటున్నారు. ఇటీవల ఎరువుల ధరలు పెరిగిన నేపథ్యంలో, పాత నిల్వలను కూడా కొత్త ధరలకు అమ్ముతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం వర్షాకాల సాగు పనులు ఊపందుకున్న తరుణంలో యూరియా కొరత రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. సాగు ఖర్చులు ఇప్పటికే పెరిగిన పరిస్థితుల్లో ఎరువుల కోసం అదనపు భారం పడుతుండటంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.యూరియా సరఫరాపై వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, యాప్‌లో స్టాక్ వివరాలు పారదర్శకంగా చూపించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.






**వ్యవసాయ శాఖ అధికారి వివరణ**

**ఇంత జరుగుతున్న అదంతా ఏం లేదని యాప్ లో ఉదయం 6 గంటలకు మధ్యాహ్నం మూడు గంటలకు స్టాకు చూపిస్తుందని రైతులకు అనుగుణంగానే స్టాకుని యాప్ లో చూపిస్తున్నామని కొండపాక వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు.**

# మండల అభివృద్ధికి ఎంపీ రఘునందన్ రావు కృషి

● మండల బీజేపీ అధ్యక్షురాలు దేవుడు లావణ్య నర్సింహారెడ్డి కృతజ్ఞతలు

**దౌల్తాబాద్, జూన్ 17 (ప్రజా జ్యోతి)** దౌల్తాబాద్ మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి పనుల కోసం మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు రూ.38 లక్షల నిధులను మంజూరు చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ నిధులు కేటాయించినట్లు తెలిపారు. మంజూరైన నిధుల వివరాల ప్రకారం ముబారస్‌పూర్ గ్రామానికి రూ.8 లక్షలు కేటాయించగా, తిరుమలాపూర్, కోనాపూర్, దౌల్తాబాద్, మాందాపూర్, గోవిందాపూర్, గాజులపల్లి గ్రామాలకు ఒక్కొక్కటికి రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా మండల బీజేపీ నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎంపీ రఘునందన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.



మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి కొనసాగుతుందని నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షులు దేవుడు లావణ్య నర్సింహారెడ్డి ఎంపీ రఘునందన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం అల్పాహార పథకానికి శ్రీకారం..

### మిట్టకోడూరులో విద్యార్థులకు స్వయంగా వడ్డించిన సర్పంచ్





**పరిగి, జూన్ 17 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న సీఎం బ్రేక్‌ఫాస్ట్ (అల్పాహారం) పథకం పేద విద్యార్థు లకు వరంలాంటిదని మిట్టకోడూరు గ్రామ సర్పంచ్ పి.మాణిక్యం అన్నారు. బుధవారం పరిగి మండలంలోని మిట్టకోడూరు ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.డి. ఉస్మాన్ అలీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనిత రాణితో కలిసి విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం ఒకటో తరగతిలో నూతనంగా చేరిన విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేసి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనిత రాణి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన అందుతుందని తెలిపారు. సర్పంచ్ మాణిక్యం, ఉపసర్పంచ్ మల్లేశం, మాజీ సర్పంచ్ జగదీశ్వర్ పటేల్‌లు విద్యార్థులకు పలకలపై అక్షరాలు, ఇంగ్లీష్ అక్షరాలను రాయించి అక్షరాభ్యాసం చేయించారు. ప్రధానోపాధ్యాయులు ఎం.డి.ఉస్మాన్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుద్ధదేవ్, ఉపాధ్యాయులు ఎన్. నర్సింలు, రాజు, గ్రామ కార్యదర్శి బాలకిషన్, వీఏఓ రాములమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పద్మమ్మ, చంద్రకళ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థాయికి రావాలి

– విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్ సుదర్శన్ రెడ్డి





**తాండూరు జూన్ 17 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చంద్రవంచ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, స్థానిక ప్రధానోపాధ్యాయుడి సమక్షంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుదర్శ న్ రెడ్డి, స్థానిక యువజన సంఘం నాయకుడు శివకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు చదువులో రాణించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రాథమిక విద్య అనంతరం ఉన్నత చదువుల కోసం పట్టణానికి వెళ్లడం అక్కడ ఉన్నత చదువులు అభ్యసించడం వంటివి ఈ దశ నుండే మొదలవుతాయని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని గుర్తు చేశారు. తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించడంతోపాటు రాత పుస్తకాలు పాఠ్య పుస్తకాలను పరిశీలించాలని కూడా సూచిం చారు. అదేవిధంగా విద్యార్థులకు కావలసిన కనీస అవసరాలలో భాగంగా బ్యాగు పెన్నులు తల్లిదండ్రులు సమకూ ర్చాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు ప్రతిరోజు ప్రభుత్వం ద్వారా అల్పాహారం,మధ్యాహ్నం భోజనం అందించడంతో విద్యార్థులు మరింత ఆరోగ్యవంతంగా ఉంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అక్రమ్, యువ నాయకుడు కె.శివకుమార్, స్థానిక ప్రజాప్రతిని ధులు యువకులు పాల్గొన్నారు.

## అమ్మ మాట- అంగన్వాడి బాట

– సామూహిక అక్షరాభ్యాసం నిర్వహణ

– అంగన్వాడి చిన్నారులకు దుస్తులు పంపిణీ

– సర్పంచ్ పాండురంగ రెడ్డి





**బషీరాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం పర్వత్ పల్లి గ్రామంలో గురువారం అమ్మ మాట అంగన్వాడి బాట, కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి, సర్పంచ్ పాండు రంగారెడ్డి చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తుకు పునాది అంగన్వాడి విద్యనని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకహారం, ప్రాథమిక విద్య, కార్యక్రమాలను స్వాధీనియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారులకు శరీరక ,మానసిక వికాసానికి, అంగన్వాడి కేంద్రాలు ఎంతో దోహదపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేణుక వార్డ్ మెంబర్స్ అంగన్వాడి టీచర్ బాలమణి, మదర్స్ కమిటీ సభ్యులు ఆశ వర్కర్లు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ సొసైటీ చైర్మన్ సర్పంచ్



**బషీరాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో రైతు వేదిక నందు బుధవారం మండల వ్యవసాయ అధికారి, అనిత ఆధ్వర్యంలో రైతులకు కంది విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ పాల్గొని రైతులకు కందివిత్తనాల నాలుగు కిలోల ప్యాకెట్లు ఒక్కొక్కరికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం సూచించిన నాణ్యమైన విత్తనాలు మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు వ్యవసాయ శాఖ అధికారులు అందించే సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వము రైతులకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్ ఠాకూర్, ఏఎంసి డైరెక్టర్ మహేందర్ రెడ్డి, ధన్సింగ్, శానప్ప, రమేష్, వివిధ క్లస్టర్లకు చెందిన ఏవోలు నవీన్, సామెల్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో సొంత ఇంటి కల సహకారం

### చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకల్ పల్లి శేఖర్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 17 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి చొరవతో పేదవాడి సొంతింటి కల నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం.చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలో కొత్తపల్లి తండా గ్రామపంచాయతీలో లలిత ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాకల్ పల్లి శేఖర్.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి ఇంటి లేని పేదవాడికి సొంతింటి కల మన ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని,గత ప్రభుత్వాలు పేదవాళ్ల గురించి ఆలోచించడం మర్చిపోయి వాళ్ళ యొక్క సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యతమిచ్చిన సందర్భంలో మన ప్రభుత్వం ఏర్పడ్డ కొన్ని రోజుల్లోనే ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ తెలంగాణ అభివృద్ధి పథంలో అడుగులు వేయడానికి మన ప్రజా ప్రభుత్వం కొనసాగుతుంది.అంతేకాకుండా మన పరిగి ప్రాంతంలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు గ్రామల్లో సిసి రోడ్లు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగడానికి మన ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డిరామ్మోహన్ రెడ్డి కృషి ఎంతగానో ఉందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ రాంమోహన్ శర్మ,మండల మాజీ అధ్యక్షుడు అశోక్ కుమార్,గ్రామ నాయకులు గుండ్య,మండల ప్రధాన కార్యదర్శిగా దామోదర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ చావిలి,నర్సింహా నాయక్,రవి,శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసెంట్ సలీం,వెంకటయ్య గౌడ్ కృష్ణారెడ్డి,కేశవులు,శ్రీనివాస్,వెంకటయ్య,రఘు,మని మరియు వివిధ గ్రామల ముఖ్య నాయకులు ప్రజ ప్రతినిధులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను వేధించే పోకిరిల తాట తీస్తాం

– హయత్ నగర్ పోలీసుల హెచ్చరిక




**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 17(ప్రజాజ్యోతి) :** ఇన్స్టాగ్రామ్ ఇతర సామాజిక మాధ్యమాల్లో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన,వారిని వేధింపులకు గురి చేసిన పోకిరిల తాట తీస్తామని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ లు హెచ్చరించారు.ఇటీవల హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంట్లూరు రోడ్డు శుభోదయ కాలనీలో నివసిస్తున్న మహిళలకు తన ఇన్స్టాగ్రామ్ ద్వారా అమ్మాయిగా పరిచయం చేసుకుని వారికి అసభ్యకరమైన రీతిలో చాటింగ్ చేసి వేధింపులకు గురి చేసిన ఒక పోకిరిని సైబర్ క్రైమ్ సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గుర్తించి హయత్ నగర్ పోలీసులు పట్టుకోవడం జరిగింది. బాధిత మహిళ,పోలీసుల కథనం మేరకు కుంట్లూరు రోడ్డులోని శుభోదయ కాలనీలో నివసించే ఓ పోకిరి ఇన్స్టాగ్రామ్ లో యువతిగా డిపి ఏర్పాటు చేసుకోవడంతో శుభోదయ కాలనీలో నివసించే మహిళలు,యువతులు, విద్యార్థినిలు అమ్మాయిగా భావించి ఆ పోకిరిని ఫాలో అవ్వడం జరిగింది.ఈ క్రమంలో శుభోదయ కాలనీలోని ఓ మహిళతో చాటింగ్ చేసి అదే కాలనీలో నివసిస్తున్న మరో ఇద్దరు మహిళల పట్ల అసభ్యకరమైన మెసేజ్ లు పంపించడం జరిగింది. సదరు మహిళ ఆమె మొబైల్ కు వచ్చిన మెసేజ్ లను ఏ మహిళ గురించి అసభ్యంగా పెట్టాడో ఆమెకు చూపించడం జరిగింది. దీంతో తీవ్ర ఆవేదనకు లోనైనా సదరు మహిళ బ్రతుకుతెరువు కోసం ఇక్కడికి వచ్చి కష్టం చేసుకుని గుట్టుగా సంసారం చేసుకుంటున్నా తనపై అసభ్యకరమైన రీతిలో మెసేజ్ లు పెట్టడం సహించలేని ఆమె హయత్ నగర్ పోలీసులను ఆశ్రయించింది.ఫిర్యాదు అందుకున్న హయత్ నగర్ పోలీసులు తక్షణమే స్పందించి ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకొని బాధితురాలికి న్యాయం చేయడంతో పాటు, మరో మహిళకు ఇలాంటి దుస్థితి రాకూడదని దర్యాప్తు ప్రారంభించారు. తన మొబైల్ నుండి చాటింగ్ చేస్తే పోలీసులకు దొరికిపోతానని సదరు నిందితుడు తన బంధువైన ఓ వృద్ధురాలి ఇన్స్టాగ్రామ్ ఉపయోగించి చాటింగ్ మొదలుపెట్టాడు. దీంతో హయత్ నగర్ పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేపట్టి సదరు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలికి పోలీసులు సమాచారం అందించడంతో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆమె ఆ పోకిరిని చూసి అవాక్కయ్యింది.ఇన్ని రోజులు తన ఇంటి పక్కనే ఉంటూ తనను అక్క అని సంబోధించే ఇతడు తన గురించి అసభ్యకరంగా పెట్టాడా అని.ఈ సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ లు మాట్లాడుతూ ఇన్స్టాగ్రామ్ ఇతర సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు దూరంగా ఉండడమే మంచిదన్నారు. ఇన్స్టాగ్రామ్ ఇతర సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా మహిళలను, యువతులను, విద్యార్థినిలను వేధింపులకు గురి చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.ఈ సందర్భంగా ఫిర్యాదు చేసిన వెంటనే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ లకు, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్స్ శ్రీకాంత్, మల్లేష్ లకు బాధితురాలు కృతజ్ఞతలు తెలియజేశారు. తమకు ఏదైనా అన్యాయం జరిగితే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు వెళితే తప్పకుండా న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని హయత్ నగర్ పోలీసులు రుజువు చేశారని బాధితురాలు తెలిపారు.

# సిద్దాపూర్ కు డంపింగ్ యార్డ్ రానియ్యం

– టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ – జెపి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

– గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పొరపాటు వాళ్లే డంపింగ్ యార్డ్ సమస్య – షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

– జెపి దర్గాలో మసూద్ హైమద్ ఏర్పాటు చేసిన నియాజ్ కు హాజరైన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

– హాజరైన తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుసేని







**కొత్తూర్ జూన్ 17 (ప్రజా జ్యోతి) :** సిద్దాపూర్‌కు ఎట్టి పరిస్థితుల్లో డంపింగ్ యార్డ్ రానీయమని టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం జెపి దర్గాలో కాంగ్రెస్ నాయకుడు మసూద్ హైమద్ ఏర్పాటు చేసిన నియాజ్ కు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుసేని హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సిద్ధాపూర్ కు డంపింగ్ యార్డ్ అనేది ఉట్టి పుకారే అని చెప్పారు.

కొత్తూరు మండలంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన జేపీ దర్గా ఉందని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఇక్కడ ఉన్న ప్రత్యేక పరిస్థితుల వల్ల సిద్ధాపూర్ కు ఎట్టి పరిస్థితుల్లోని డంపింగ్ యార్డ్ రానివ్వమని అన్నారు.ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇకనైనా ఈ విషయంపై అనవసర రాద్ధాంతం చేయొద్దని ప్రతిపక్షాలకు సూచించారు. ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు.

**బిఆర్ఎస్ తప్పితం వల్లే డంపింగ్ యార్డ్ ప్రతిపాదన**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ :** బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పిదం వల్లే సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామన్న ప్రతిపాదన వచ్చిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

రైతుల వద్ద గత బిఆర్ఎస్ ప్రభుత్వం భూమి సేకరించి టీజీఐసికి ఇచ్చినప్పుడు అందులో జనరల్ అని రాసినందు వల్లే ఈ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన వచ్చిందని చెప్పారు.కానీ ఇప్పుడు అదే బిఆర్ఎస్ నాయకులు డంపింగ్ యార్డ్ పై గోల గోల చేస్తున్నారని విమర్శించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ సిద్ధాపూర్‌కు డంపింగ్ యార్డ్ రాణించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం.శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్,కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,నందిగామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్,గోవర్ధన్ గౌడ్,సర్పంచులు దయానంద్ గుప్తా,బాసు నాయక్,లలిత గోపాల్ నాయక్,గొల్లపల్లి అశోక్, మంకాల శ్రీశైలం,బుగ్గ సాలయ్య, ఉప సర్పంచ్లు ఎస్.డి సిరాజ్, ఆవులమంద శివశంకర్,మాజీ సర్పంచ్ రాజు నాయక్, నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్, కాంగ్రెస్ నాయకులు కొర్ర రవి,చింత సాయి తేజశ్వర్,బాబు ముదిరాజ్,వంశి గౌడ్,అనిల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నెం.157/1 భూములపై బీఆర్ఎస్ అవినీతిని బట్టబయలు చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

– 8 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారని ఆరోపణ – పేదలకు ఇందిరమ్మ ఇళ్ల కోసం పోరాటం చేస్తానన్న ఎమ్మెల్యే

– రూ.303 కోట్లతో కంటోన్మెంట్ మాస్టర్ ప్లాన్‌కు – మడ్‌ఫోర్డ్ పేదలకు భరోసా.. గుడిసెల తొలగింపు లేదని స్పష్టం

– సర్వే నెంబర్ 157/1లోని 8 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసిందే బీఆర్ఎస్ : ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు సాధారణ సమావేశం బుధవారం బ్రిగేడియర్ రాజీవ్ అధ్యక్షతన బోర్డు కార్యాలయంలో జరిగింది. సమావేశంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నవ కంటోన్మెంట్ నిర్మాణం కోసం పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిని తీవ్రంగా విమర్శిస్తూ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను వెల్లడించారు.కంటోన్మెంట్‌లోని సర్వే నెంబర్ 157/1లో ఉన్న 8 ఎకరాల విలువైన భూమిని గత బీఆర్ఎస్ నాయకులు ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారని ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆరోపించారు. 2025 జూలైలో ఇదే భూమిలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశానని తెలిపారు. 2023 జూన్‌లో అప్పటి ప్రభుత్వం అవినీతికి పాల్పడి, కేటీఆర్ రూ.50 కోట్ల లంచం తీసుకుని ఆ భూమిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారని ఆరోపించారు. దీనికి సంబంధించిన 2023 నాటి సీసీఎల్ఏ కాపీని సాక్ష్యాలతో సహా మీడియా సమావేశంలో బహిర్గతం చేశారు.ప్రైవేటు వ్యక్తులకు ఎటువంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వవద్దని తాను కంటోన్మెంట్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేయడంతో అక్కడ నిర్మాణ అనుమతులను అధికారులు నిలిపివేశారని తెలిపారు.అనంతరం సంబంధిత వ్యక్తులు కోర్టును ఆశ్రయించి సీసీఎల్ఏ పత్రాల ఆధారంగా అనుకూల తీర్పు పొందారని, ప్రజల తరఫున తాను ఈ కేసులో ఇంప్లీడ్ అయి కోర్టు తీర్పును సవాలు చేస్తానని ప్రకటించారు.తప్పు చేసింది బీఆర్ఎస్ నాయకులైతే ఆ నిందను కాంగ్రెస్ ప్రభుత్వంపై మోపడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.ఎలివేటెడ్ కారిడార్ల ద్వారా కంటోన్మెంట్ బోర్డుకు వచ్చిన రూ.303 కోట్లతో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నాలాలు, డ్రైనేజీ వ్యవస్థలను ఆధునీకరించాలని అధికారులకు సూచించారు.నిరుపయోగంగా ఉన్న పబ్లిక్ టాయిలెట్లను తొలగించి, వార్డు-7 వనిత ఎన్‌క్లేవ్ తరహాలో పార్కులు, మహిళా భవనాలు, క్రీడా ప్రాంగణాలుగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. అలాగే మడ్‌ఫోర్డ్ ప్రాంతంలో గుడిసెల తొలగింపు జరుగుతుందనే వదంతులను ఖండిస్తూ, పేదలను ఎవరినీ ఖాళీ చేయనివ్వబోమని హామీ ఇచ్చారు. పేదవాడి గుడిసెకు ఎవరు వస్తే ముందుండి అడ్డుకుంటానని, అన్యాయం జరిగితే సహించబోనని స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఆడబిడ్డకు పెళ్లి కానుకగా రూ 3000

– అంగన్వాడి చిన్నారులకు డ్రెస్సులు పంపిణీ

– సర్పంచ్ జై వీర్లాల్





**బషీరాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జలాల్ పూర్ గ్రామ సర్పంచ్ జై వీర్లాల్ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఆడబిడ్డకు పెళ్లి కానుకగా ఆత్కరి సులోచన కూతురు రాణి వివాహానికి రూ.3000 వేలు అందజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు డ్రెస్సులు పంపిణీ చేశారు చిన్నారులు సంక్షేమ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని సర్పంచి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మమత వార్డ్ మెంబర్ నాగేష్ యాదవ్, దుర్గయ్య, చెంచు వెంకటప్ప, చెంచు మొగలప్ప, వడ్ల శ్రీనివాస్, గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు మున్సిపాలిటీ, మండలంలో పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేత

### కొత్తూరు మండల్ విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్



**కొత్తూర్ జూన్ 17 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మున్సిపాలిటీ, మండలంలో పలు చోట్ల గురువారం విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నట్లు విద్యుత్ ఏఈ రమేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలోని కుమ్మరిగూడ, అక్కివేనిగూడ, మండలంలోని తీగపూర్, మల్లాపూర్, మల్లాపూర్ తాండ, గూడూరు, మక్తగూడ గ్రామాలలో విద్యుత్ సరఫరాకు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ రమేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా 11 కెవి లీడర్ విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడుతుందని ఏఈ రమేష్ అన్నారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్ కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించండి

– సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్

– పెంజర్లలో ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభించిన ఎర్రోళ్ల జగన్





**కొత్తూర్ జూన్ 17 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. బుధవారం కొత్తూరు మండలంలో పెంజర్ల గ్రామంలో ప్రీ ప్రైమరీ స్కూల్ ను సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పాఠశాలలలో పిల్లలను చేర్పించాలని సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అన్నారు. ఈ పిల్లలకు కావలసిన యూనిఫామ్, పుస్తకాలు, క్రీడా పరికరాలు, అందించనున్నామని, పాఠశాలను రంగులతో ఆకర్షణీయంగా తయారు చేసి పిల్లలను ఆకర్షించాలని అన్నారు.ఈ పిల్లలకు మధ్యాహ్న భోజనం అదేవిధంగా అల్పాహారం కూడా అందించనున్నామని సర్పంచు ఎర్రోళ్ల జగన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గౌస్, ఉపాధ్యాయులు,రఘుపతి రెడ్డి, ప్రేమరి స్కూల్ ఇన్చార్జి శ్రీదేవి, వసంత కుమారి,ప్రేమ్ సాగర్, అంగన్వాడి టీచర్స్,ఇంద్రమ్మ, ప్రైమరీ స్కూల్ టీచర్స్ పుష్పమాల,రేణుక,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## తొలి పల్స్‌సెలెక్ట్ పీఎఫ్ఏ చికిత్స విజయవంతం



**హైదరాబాద్, జూన్ 17 (ప్రజా జ్యోతి) :** ఏట్రియల్ ఫిబ్రిలేషన్(ఏఎఫ్) రోగుల చికిత్సలో తెలంగాణలో కొత్త మైలురాయిగా, హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్స్ రాష్ట్రంలోనే తొలి పల్స్ సెలెక్ట్ పల్స్ ఫీల్డ్ అబలేషన్(పీఎఫ్ఏ) విధానాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ అత్యాధునిక చికిత్సను ఏఐజీ హాస్పిటల్స్ కార్డిక్ ఎలక్ట్రో సైకాలజీ డైరెక్టర్, హెడ్ డాక్టర్ సి.నరసింహన్ చేపట్టారు. ఏట్రియల్ ఫిబ్రిలేషన్ వల్ల గుండె స్పందనలు క్రమరహి తంగా మారి దడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలస టతో పాటు పక్షవాతం ప్రమాదం కూడా పెరుగుతుంది. పల్స్ సెలెక్ట్ పీఎఫ్ఏ సిస్టమ్ ద్వారా అసాధారణ గుండె లయలకు కారణమయ్యే కణజాలాన్ని నియంత్రిత విద్యుత్ స్పందనలతో లక్ష్యంగా చేసుకుని చికిత్స అందిస్తారు. తెలం గాణలో ఈ సాంకేతికతను తొలిసారిగా వినియోగించడం అధునాతన హృదయ చికిత్సల అందుబాటుకు కీలక ముందడుగుగా వైద్య నిపుణులు పేర్కొన్నారు.

# ఆర్టీసీ బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మహిళలకు ఉచిత ప్రయాణం.. కుటుంబాలకు ఆర్థిక భరోసా
- సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ముందంజ
- ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- విద్యార్థులతో ముచ్చట.. ప్రయాణికుల సమస్యలపై ఆరా

కరీంనగర్ బ్యూరో,జూన్ 17( ప్రజాజ్యోతి ) వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ నుంచి కరీంనగర్ ఎన్టీఆర్ విగ్రహం వరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రయాణికులతో మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.విద్యాసంస్థల సమయాలకు అనుగుణంగా అదనపు బస్సులు నడుపుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహాలక్ష్మి పథకం అమలు తర్వాత ప్రయాణికుల రద్దీ పెరగడంతో కొత్త బస్సులను కొనుగోలు చేసి, కొత్త రూట్లలో సేవలు ప్రారంభించామని చెప్పారు.ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే కాకుండా, ఆర్టీసీ ఉద్యోగులను సంస్థలో భాగస్వాములుగా చేసి యాజమాన్య హక్కుల్లో భాగస్వామ్యం కల్పించామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసిందని, ప్రస్తుతం సంస్థను బలోపేతం చేస్తూ లాభాల బాట పట్టిస్తున్నామని అన్నారు.ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం





పరిష్కరిస్తోందని, గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి తెలిపారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత గెలిచిన సంఘ ప్రతినిధులను అధికారుల కమిటీలో విలీనం చేసే ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. పీఆర్సీ ప్రకటించడం, గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించడం పట్ల ఆర్టీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్న మంత్రి, గురుకుల పాఠశాలల్లో మెస్ మరియు కాస్మోటిక్ ఛార్జీలను పెంచామని, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్, మిల్క్ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఒక్కో మహిళ నెలకు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు ఆదా చేసుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ఆస్పత్రులు, దేవాలయాలు, ఉపాధి కేంద్రాలకు మహిళలు స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశం లభించిందన్నారు.ప్రజాపాలన ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సబ్సిడీ, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, ఉద్యోగ నియామకాలు, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి, 2023 డిసెంబర్ 7న ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేశామని గుర్తుచేశారు. అప్పటివరకు అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ సమస్యలను పరిష్కరించామని, పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా కొత్త బస్సులు కొనుగోలు చేసి కొత్త మార్గాల్లో నడుపుతున్నామని తెలిపారు. తెలంగాణ ఆర్టీసీ ప్రస్తుతం దేశంలోనే అత్యుత్తమ ప్రజా రవాణా సంస్థగా ఎదుగుతోందని, రాష్ట్రవ్యాప్తంగా 10 వేలకుపైగా బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ సేవలను విస్తృతంగా వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. నీట్ విద్యార్థులకు ఉచిత ప్రయాణంపై పరిశీలన జూన్ 21న జరిగే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ఎన్ఎస్‌యూఐ నాయకులు కోరిన విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని మంత్రి తెలిపారు. హాల్ టికెట్ కలిగిన విద్యార్థులకు ఉచిత ప్రయాణం కల్పించే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

## ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంతో పేద వారి సొంతింటి కల సాకారం,

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్,

ఎండపల్లి జూన్ 17, ప్రజా జ్యోతి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంతో పేద వారి సొంతింటి కల సాకారం అవుతుందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో లబ్ధిదారులు నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను బుధవారం లబ్ధిదారులతో




కలిసి గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు,.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని, పేద ప్రజల ఆత్మగౌరవమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమని తెలిపారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు తాజా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ తాటిపర్తి రాజవ్వ, తహసిల్దార్, ఎడ్ల అనిల్ కుమార్,ఎంపీడీవో కృపాకర్ ,మండల స్థాయి అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పలు గ్రామాల సర్పంచులు ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మన్నే జితేందర్ ,లబ్ధిదారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## కొడిమ్యాల నూతన ఎస్సైగా నరేష్ బాధ్యతలు స్వీకరణ

కొడిమ్యాల, జూన్ 17,(ప్రజాజ్యోతి): కొడిమ్యాల నూతన ఎస్సైగా ఏ.నరేష్ కుమార్ బుధవారం బాధ్యతలు



స్వీకరించారు.ఇక్కడ ఎస్సై గా విధులు నిర్వహించిన సందీప్ మల్యాల పీఎస్ కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని,అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలిపారు.
ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

కొడిమ్యాల, జూన్ 17,(ప్రజాజ్యోతి): మండలం నాచుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-3లో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి, ఉపసర్పంచ్ ఇరికి మమత,అంగన్వాడీ టీచర్



బాబాయి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు విద్యే పునాది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గాజుల లక్ష్మణ్, ఉల్లెందుల అశోక్, చిర్ర అరుణ్, చిర్ర సురేష్, గ్రామస్తులు అంబటి తిరుమలేష్, చిర్ర శంకర్, బొడ్డెల్లి భరత్, బొడ్డెల్లి అజయ్, ఇరుకురాల పెద్ద ఎల్లయ్య, ఇరుకురాల రాజేష్, తాండ్రాల రమేష్, జాలిగెపు బాబు, లింగాల పవన్, జాలిగెపు చందు, ఆకునూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంతో పేద వారి సొంతింటి కల సాకారం,

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్,

ఎండపల్లి జూన్ 17, ప్రజా జ్యోతి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంతో పేద వారి సొంతింటి కల సాకారం అవుతుందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో లబ్ధిదారులు నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను బుధవారం లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు,.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని, పేద ప్రజల ఆత్మగౌరవమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమని తెలిపారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని,



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు తాజా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ తాటిపర్తి రాజవ్వ, తహసిల్దార్, ఎడ్ల అనిల్ కుమార్,ఎంపీడీవో కృపాకర్ ,మండల స్థాయి అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పలు గ్రామాల సర్పంచులు ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మన్నే జితేందర్ ,లబ్ధిదారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## స్కూల్, కాలేజీ బస్సులపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 17 ప్రజా జ్యోతి; విద్యార్థుల భద్రతే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్కూల్, కాలేజీ బస్సులపై బుధవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు చేపట్టిన ఈ తనిఖీల్లో బస్సుల ఫిట్‌నెస్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ), డ్రైవింగ్ లైసెన్స్, బీమా తదితర పత్రాలను పరిశీలించారు.
ఈ సందర్భంగా బస్సులు సాంకేతికంగా సురక్షిత స్థితిలో ఉన్నాయా లేదా అనే అంశాలను అధికారులు తనిఖీ చేశారు. అలాగే నిర్దేశిత సామర్థ్యానికి మించి విద్యార్థులను బస్సుల్లో తరలించవద్దని డ్రైవర్లు, నిర్వాహకులకు ట్రాఫిక్ పోలీసులు సూచించారు. విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని, రవాణా నిబంధనలను తప్పని సరిగా పాటించాలని అవగాహన కల్పించారు.



ఈ తనిఖీలను పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. విద్యాసంస్థల వాహనాల భద్రతపై ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు.

## పెద్దపల్లి జిల్లాలో యూరియా నిల్వలు పుష్కలం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రైతులకు ఎలాంటి కొరత లేకుండా పకడ్బందీగా ఎరువుల సరఫరా
- రెండు మూడు రోజుల్లో యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం

పెద్దపల్లి, ప్రతినిధి జూన్-17 ప్రజా జ్యోతి; ప్రస్తుత వానాకాలం-2026 సీజన్‌కు సంబంధించి పెద్దపల్లి జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటికి జిల్లాలో 18,750 మెట్రిక్ టన్నుల యూరియా, i.e 4,12,511 యూరియా బస్తాలు నిల్వలో ఉండి, యూరియా బుకింగ్ యాప్ ద్వారా పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రతి వారం రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్)తో పాటు ఇతర కంపెనీల నుంచి యూరియా నిల్వలు జిల్లాకు చేరుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువుల సరఫరాపై వ్యవసాయ శాఖ పకడ్బందీ ప్రణాళికతో పనిచేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం వల్ల పంటల విత్తనాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో ప్రస్తుతం యూరియా బుకింగ్ యాప్‌ను తాత్కాలికంగా నిలిపివేశామని, మరో రెండు లేదా మూడు రోజుల్లో యాప్‌ను తిరిగి ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. కావున పెద్దపల్లి జిల్లా రైతులు అందరూ యూరియా బస్తాల లభ్యతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు..



## శంకరపట్నం మహామాట్ దగ్గర కారు-బైక్ ఢీ వ్యక్తికి గాయాలు.

శంకరపట్నం జూన్ 17 (ప్రజా జ్యోతి) కరీంనగర్ వైపు నుంచి వస్తున్న కారు, ఎదురుగా శంకరపట్నం నుంచి వెళ్తున్న బైక్ మహామాట్ సెంటర్ వద్ద ఢీకొన్నాయి. వేగం ఎక్కువగా ఉండటంతో బైక్ కిందపడి గాయపడ్డారు.
స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. గాయపడిన వ్యక్తి మొలంగూర్ గ్రామానికి చెందిన చీకట్ల రాజ మొగిలి . ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి రిఫర్ చేశారు.
సమాచారం అందుకున్న శంకరపట్నం



పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కారు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదం కారణంగా మహామాట్ సెంటర్ వద్ద10 నిమిషాల పాటు ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు వాహనాలను పక్కకు తీసి ట్రాఫిక్ క్లియర్ చేశారు

## మెడికవర్‌లో అత్యాధునిక మినిమల్లీ ఇన్వాసివ్ గుండె శస్త్రచికిత్స...

### - కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్

కరీంనగర్ టౌన్, జూన్ 17 (ప్రజాజ్యోతి ) మెట్రో నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండే అత్యాధునిక మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియోవాస్క్యులర్ సర్జరీని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్ వెల్లడించారు. బుధవారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొంతకాలంగా ఛాతినొప్పి, తీవ్రమైన ఆయాసం, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న జగిత్యాలకు చెందిన 54 ఏళ్ల మాధవి చికిత్స కోసం మెడికవర్ ఆసుపత్రికి రాగా, వైద్య పరీక్షల్లో ఆమె గుండెలోని ప్రధాన మైట్రల్ వాల్వ్ మూసుకుపోయినట్లు గుర్తించామన్నారు. సాధారణంగా ఇలాంటి పరిస్థితుల్లో ఓపెన్ హార్ట్ సర్జరీ నిర్వహిస్తారని, అయితే ఆ పద్ధతిలో రోగి కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని వివరించారు. రోగి ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని ఛాతి కింది భాగంలో చిన్న గాటు ద్వారా మినిమల్లీ ఇన్వాసివ్ పద్ధతిలో మైట్రల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని రోగి కుటుంబ సభ్యులకు వివరించగా వారు అంగీకరించడంతో శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియాక్ సర్జరీ వల్ల నొప్పి, రక్తస్రావం, ఇన్ఫెక్షన్ల ప్రమాదం తగ్గడమే కాకుండా, రోగి వేగంగా కోలకుంటుందని వివరించారు. ప్రస్తుతం మాధవి పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. అత్యాధునిక వైద్యసేవలను సైతం ఆరోగ్యశ్రీ పరిధిలో అందించి, కొత్త జీవితం ప్రసాదించిన మెడికవర్ వైద్య బృందానికి రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ



విలేకరుల సమావేశంలో కార్డియాలజిస్టులు డాక్టర్ అనీష్ పబ్బ, డాక్టర్ వాసుదేవరెడ్డి, అనెస్థీషియా డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పాఠశాలల్లో అల్పాహార పథకం అమలు చేయాలి: డిఈవోకు ఆర్యుపిపి వినతి...

### డిఈవో కు శ్రీశైలం మహాలడ్డు ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన రికగ్నైజ్డ్ పండిత పరిషత్...

రాయికల్, జూన్ 17 (ప్రజా జ్యోతి) విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధి, పాఠశాలల్లో నమోదు, హాజరు శాతాల పెంపు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్) పథకాన్ని రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము కు రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్యుపిపి) జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేల్పుల స్వామి యాదవ్, ఎనగందుల రాజేంద్రప్రసాద్ లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అల్పాహార పథకం విద్యార్థుల పోషకాహార స్థాయిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తోందని, అయితే ప్రస్తుతం అన్ని పాఠశాలల్లో ఈ పథకం అమలు కాకపోవడంతో ముఖ్యంగా పేద, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఈ ప్రయోజనాలను కోల్పోతున్నారని, అందువల్ల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకాన్ని సమర్థవంతంగా, నిరంతరంగా అమలు చేయాలని కోరారు. అదే విధంగా, ట్రిపుల్ ఐటీ ప్రవేశాల్లో జగిత్యాల జిల్లా విద్యార్థులు అధిక సీట్లు సాధించి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవడం గర్వకారణమని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన మెటీరియల్ అందించడం, పర్యవేక్షణను బలోపేతం చేయడం ద్వారా ఈ ఫలితాలు సాధ్యమైనందుకు, నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైన శుభసందర్భంగా జిల్లా విద్యాధికారికి శ్రీశైలం శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి వారి మహా లడ్డూ ప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## ముస్తాబాద్‌లో పుస్తకావిష్కరణ - పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహణ

ముస్తాబాద్, జూన్ 17( ప్రజా జ్యోతి ): 12 ఏళ్ల అభివృద్ధి ప్రస్థానం – 2014 నుంచి 2026 వరకు సాధికార, సుసంపన్న, సురక్షిత భారతదేశం దిశగా మోదీ ప్రభుత్వ విజయగాథను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ముస్తాబాద్ మండల



కేంద్రంలో పుస్తకావిష్కరణ మరియు పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.
భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశంలో గత 12 సంవత్సరాలుగా చోటుచేసుకున్న అభివృద్ధి, విప్లవాత్మక నిర్ణయాలు, సంక్షేమ కార్యక్రమాలు, వికసిత్ భారత్ లక్ష్యంపై ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాలను మేధావులు, ప్రముఖులు, సామాజిక వేత్తలకు అందజేశారు.
ఈ సందర్భంగా మండలంలోని ప్రముఖులు డాక్టర్ చంద్రశేఖర్ రావు, డాక్టర్ చింతోజు శంకర్, డాక్టర్ చింతోజు రాజారాం, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు సత్య ప్రభాకర్ రెడ్డి, రామచంద్రం, జర్నలిస్ట్ అవధూత శేఖర్, ధర్మపురి ఈనాడు ప్రతినిధి తదితరుల స్వగృహాలకు వెళ్లి పుస్తకాలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని, సాధికారత, సుసంపన్నత, భద్రత, స్వావలంబన లక్ష్యాలతో భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా ఎదుగుతోందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, మల్లరపు సంతోష్ రెడ్డి, మీసా సంజీవ్, మెంగని మహేందర్, దీటి సత్తయ్య, వేణుగోపాల్, కోలా కృష్ణ, వరి వెంకటేష్, తిరుపతి, హరీష్, అజయ్, విజయ్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ సుందరీకరణే ప్రధాన ధ్యేయం ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి జూన్17(ప్రజా జ్యోతి)** పట్టణాన్ని సుందరంగా, ప్రజలకు అనుకూలంగా అభివృద్ధి చేసి, తీర్చిదిద్దటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం పట్టణంలోని18,6,17 వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి తీర్చిదిద్దుతానని, పట్టణ ప్రజలు గెలిపించు కున్నందుకు వారికి మంచి సౌకర్యాలను ఏర్పాటు చేసి, అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాను అని అన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,నాణ్యతలో రాజీ పడకుండా, చిరకాలం పని స్థిరంగా ఉండే విధంగా చూడాలని,మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. సిసి రోడ్లు,నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీలను క్వాలిటీ



ఎలా ఉందో పూర్తిగా పరిశీలించారు. ఆమె వెంట మునిసిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు,మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు,పట్టణ ప్రముఖులు ఉన్నారు.





# మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకుంటే చర్యలు

● జిల్లా ఇంటర్ విద్యాధికారి రవిబాబు

**నేలకొండపల్లి, జూన్ 17 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాల లో మధ్యాహ్న భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు హెచ్చరించారు. మండలం లోని గువ్వలగూడెం ప్రభుత్వ పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులను భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వంట గదులు, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన బోజనం, ఆహారం ను అందించాలని సూచించారు. మెనూ ప్రకారం భోజనాలు పెటకపోతే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారుప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చేస్తుందన్నారు. విద్యార్థుల ప్రభుత్వ





బడులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు, సర్పంచ్ రావెళ్ల జ్యోతి తదితరులు పాల్గొన్నారు..

# పారిశుధ్యం పట్ల అప్రమతంగా ఉండాలి

● సీజనల్ వ్యాధులు రాకుండా ముందుస్తు చర్యలు ● ఖమ్మం డీఎల్పీవో విజయలక్ష్మి

**నేలకొండపల్లి, జూన్ 17 ప్రజా జ్యోతి:** పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలని ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి(డీఎల్పీవో) విజయలక్ష్మి సూచించారు. మండలం లోని చెరువుమాధారం, బైరవునిపల్లి గ్రామాలలో బుధవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పంచాయతీ కార్యాలయాలలో పలు రికార్డులను పరిశీలించారు. నర్సరీ లు, పల్లె ప్రకృతి వనాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...రానున్న వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుధ్యం' పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నీటి నిల్వలు లేకుండా ప్రజలను చైనత్యం చేయాలని అన్నారు. తాగునీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన



కల్పించాలని సూచించారు. నర్సరీలలో ప్రతీ మొక్క లెక్క ఉండాలన్నారు. సర్ కార్యక్రమం లో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. కార్యదర్శులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, ఆయా పంచాయతీ కార్యదర్శులు జీ.రవి, బీ. బాషా తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ పై అవగాహన కలిగి ఉండాలి

● కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్

**నేలకొండపల్లి, జూన్ 17 ప్రజా జ్యోతి:** "యూరియా యాప్ బుకింగ్ పై రైతులకు అవగాహన కలిగి ఉండాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్ పేర్కొన్నారు. మండలం లోని రాజేశ్వరపురం, నాచేపల్లి, మంగాపురంతండా తదితర గ్రామాలలో బుధవారం అవగాహన సదస్సు లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రైతుల సౌకర్యార్థం ఇంటి నుంచే యూరియా ను బుకింగ్ చేసుకునేందుకు ప్రభుత్వం యాప్ ను ఏర్పాటు చేసిందన్నారు. బుకింగ్ చాలా సులభతరం అన్నారు. యూరియా పంపిణీ పారదర్శకంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీ కొనుగోలు కు సంబంధించి రశీదు లను - తప్పకుండా తీసుకోవాలన్నారు. ఎలినో తుఫాన్



ప్రభావం వలన కాలం ను బట్టి పంటలను ఎంచుకోవాలన్నారు. పంట మార్పిడి చాలా అవసరం. అన్నారు. రైతులు గ్రహించి తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి యం.రాధ, చెరువుమాదారం మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటీ చైర్మన్ బాలాజీ, రైతు ప్రతినిధులు గోబ్రియా నాయక్, ఆయా ఏఈవో లు తదితరులు పాల్గొన్నారు

# ఇసుక లారీల రాకపోకలతో అంతరాయం

● సోంపల్లి ర్యాంపు వద్ద లారీలను అడ్డుకున్న బూర్గంపహాడ్ వాసులు

**బూర్గంపహాడ్, జూన్ 16 (ప్రజా జ్యోతి):** ఇసుక లారీలు రయ్.. రయ్ మంటూ రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్లు ధ్వంసమవుతున్నాయని బూర్గంపహాడ్ కి చెందిన రైతులు, ప్రజలు, స్థానికులు సోంపల్లి ర్యాంపు వద్ద లారీలను మంగళవారం అడ్డుకున్నారు. వ్యవసాయ సాగు సమయం కావడంతో రైతులు ట్రాక్టర్ల ద్వారా వ్యవసాయ పరికరాలు, ఎరువులు, పురుగుమందులు తమ పొలాలకు ఈ దారుల గుండానే వెళ్లాల్సి రావడంతో ఈ దారులను ఎంచుకున్న ఇసుక లారీలు ఇటుగా రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్లన్నీ గుంతలు పడి అధ్వాన్నంగా మారాయని... తమ వ్యవసాయ పనులకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఇసుక ర్యాంపు నిర్వాహకులు దారి మార్చుకుని ఇసుక రవాణా సాగించాలని లేదంటే లారీలను ప్రతిసారీ అడ్డు కుంటామని హెచ్చరించారు. లారీలను అడ్డుకున్న వారిలో బూర్గంపహాడ్ కి చెందిన యువకులు, గ్రామస్థులు, రైతులు ఉన్నారు.



# అమ్మ మాట.. అంగన్వాడి బాట.. విజయవంతం చేయండి

● ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి

**చింతకాని జూన్17(ప్రజా జ్యోతి)** అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐసిడిఎస్ చింతకాని సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. మండల పరిధిలోని ప్రొద్దుటూరు 1,2,3అంగన్వాడీ కేంద్రాల పరిధిలో నిర్వహించిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమములో సంధ్యారాణి మాట్లాడుతూ ఆధునికరించిన నూతన సిలబస్ తో అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు విద్యాబోధన నిర్వహిస్తున్నామని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.30 నెలలు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు తప్పనిసరిగా పంపించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో క్రమశిక్షణ, ఆటపాటలతో విద్యాబోధన నిర్వహిస్తూ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని చిన్నారులకు అందిస్తామని అన్నారు. గ్రామ సర్పంచ్ మొగిలి కృష్ణయ్య మాట్లాడుతూ రెండున్నర సంవత్సరములు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపించి, కేంద్రాలను బలోపేతం చేయాలని అన్నారు. స్కూల్ బస్సులు, ఆటోలలో పిల్లలను పట్టణాలలోని ప్రైవేట్ స్కూలుకు పంపించవద్దని, స్థానిక



అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. డాక్టర్ మధుమై మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ కేంద్రాలలో అందించే సేవలను వినియోగించుకోవాలని, పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకొని రక్తహీనత సమస్యలు లేకుండా ప్రభుత్వ దావాఖానాల్లో సుఖ ప్రసవం అవ్వాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ



అంగన్వాడి కేంద్రాల్లో విద్యాభ్యాసం పూర్తయిన చిన్నారులు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని అన్నారు. అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రజియా, ఏఎన్ఎం సరళ, ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభాకర్, గ్రామ దీపిక సుగుణ, అంగన్వాడి టీచర్లు నిర్మల జ్యోతి ,ఉమామహేశ్వరి, ఆశ కార్యకర్తలు కస్తూరి ,సునీత ఆయాలు హైమావతి ,అచ్చమ్మ తల్లులు పాల్గొన్నారు.

# వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలి

● సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

**బోనకల్, జూన్ 17 (ప్రజా జ్యోతి):** ఉపాధీ కూలీలకు నష్టం చేసే వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేసి ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కలకోట గ్రామంలో చెరువు కట్ట వద్ద పనుల చేస్తున్న ఉపాధీ కూలీలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ... భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర బడ్జెట్లో ప్రతి ఏటా ఉపాధి హామీ పనులకు కేటాయింపులు తగ్గిస్తూ వస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా వలసలు, ఆర్థిక ఇబ్బందులు, ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. తక్షణమే ఉపాధీ పనుల్లో రెండు సార్లు ఫోటో తీసే విధంగా రద్దు నిలిపివేయాలని కోరారు. గ్రామీణ



పేదల జీవనాధారంగా నిలిచిన జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకాన్ని బలోపేతం చేసి, కూలీల హక్కులను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ పేదల వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్దరించాలని ఆయన కోరారు. ఈనెల 23న ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని బికేఎంయు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించబడుతుందని కావున పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు ధర్నాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు తోటపల్లి యేసు, సొసైటీ డైరక్టర్ యంగల సుందరరావు, షేక్ జానీ, షేక్ జాన్సీ, మాతంగి ప్రమీల, యంగల కృష్ణవేణి, మాతంగి జనార్ధన్రావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే అజెండా..

● గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే జారె

● దమ్మపేట మండలంలో రూ.1.20 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**దమ్మపేట, జూన్.16 (ప్రజాజ్యోతి):** అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. దమ్మపేట మండలంలో రూ.1,20,80,000 వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. విద్య, రవాణా, చిన్నారుల సంక్షేమం, గ్రామీణ మౌలిక సదుపాయాల



మెరుగుదలకు చేపట్టిన ఈ పనులు ప్రజల జీవన ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని తెలిపారు. అంకంపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని కొడిసెలగూడెంలో టిడబ్ల్యూయూపీఎస్ పాఠశాలకు నిర్మించిన ప్రహరీ గోడను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పట్వారిగూడెం గ్రామంలో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన ఎనిమిది సీసీ రోడ్లను ప్రజలకు అంకితం చేశారు.బాలరాజుగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని దిబ్బగూడెం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన ఎంపీపీఎస్ పాఠశాల ప్రహరీ గోడను





ప్రారంభించారు. మొండివర్రె గ్రామంలో రూ.11.80 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు సీసీ రోడ్లను ప్రారంభించి గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకువచ్చారు.నాగుపల్లి గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించిన ఆధునిక అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, చిన్నారుల ఆరోగ్యం, విద్య, పోషకాహారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.



చిన్నారులకు మెరుగైన వాతావరణంలో విద్య అందించేందుకు అంగన్వాడీ కేంద్రాలను ఆధునికీకరిస్తున్నామని పేర్కొన్నారు. తొట్టిపంపు గ్రామంలో ఎంపీయూపీఎస్ పాఠశాలకు రూ.10 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడను, లింగాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొర్రెగుట్ట గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలకు రూ.20 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు.



అలాగే మారప్పగూడెం గ్రామపంచాయతీ కొత్తూరులో రూ.8 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని, పాత చీపురుగూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలపడితేనే పల్లె పిల్లల భవిష్యత్తు బంగారుమయం అవుతుందని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కూడా నాణ్యమైన విద్యను పొందేలా రాష్ట్ర ప్రభుత్వం



విద్యారంగానికి విశేష ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, భద్రతా ప్రమాణాల పెంపు, విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం సృష్టించడం ద్వారా ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రోడ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, తాగునీటి సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని, గ్రామీణ ప్రాంత పిల్లలు పట్టణ విద్యార్థులతో సమానంగా పోటీపడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మెచ్చా బర్త్ డే..

- ఆలయంలో పూజలు, ఆసుపత్రిలో సేవా కార్యక్రమాలు
- కేసీఆర్ సీఎం కావాలని.. మెచ్చా ఎమ్మెల్యే కావాలని ప్రత్యేక ప్రార్థనలు

**దమ్మపేట, జూన్.16 (ప్రజాజ్యోతి):** అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెచ్చా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను దమ్మపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ మర్రి భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మెచ్చా నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. అలాగే బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని, మెచ్చా నాగేశ్వరరావు అశ్వారావుపేట ఎమ్మెల్యేగా విజయం సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం నాయకులు కేక్ కట్ చేసి మెచ్చా నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు



తెలియజేశారు. ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్న మెచ్చా నాగేశ్వరరావు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు.జన్మదిన వేడుకల సందర్భంగా దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి తమ సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మెచ్చా నాగేశ్వరరావుకు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్, పార్కలగండి సర్పంచ్ కొమరం సుశీల, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన యేసుబాబు, దారా యుగంధర్, జలగం వాసు, తుమ్మల లక్ష్మణ్రావు, సోయ్యం రాజబాబు, విష్ణు, నాయకపోడు సంఘం రాష్ట్ర నాయకులు రావుల శ్రీనివాసరావు, వార్డు సభ్యులు దారా రాము, ఉయ్యాల లక్ష్మీనారాయణ, రూపా రాంబాబు, బుడే, అబ్దుల్ జిన్నా, మాజీ నియోజకవర్గ యూత్ కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, ఉద్యమ నాయకులు గాజుబోయిన శ్రీను, వల్లేపు నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకులు మద్దెల పుల్లారావు, కొలికపోగు ధర్మ, శ్రీరాముల చక్రధర్రావు, పాశ్యం ప్రసాద్, రెడ్డిమల్ల నాగయ్య, కోర్స వెంకటేశ్వరరావు, వెలుగోటి మహేష్, మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, కాకా ప్రసాద్, పండు, గాజుబోయిన రాజేష్, కౌలూరి నాగయ్య, కార్తీక్, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాటూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా సిద్ధులు

ఆలేరు జూన్ 17 ప్రజాజ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండ్రు సిద్ధులు



ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గంగపురం మల్లేష్ బుధవారం వారికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జన్నే సిద్ధులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథరాజు, జిల్లా నాయకులు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు కొమురయ్య, కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులు మధు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట ఎస్సై పాండుకు స్థానచలనం..

### ప్రజల మన్ననలు పొందిన అధికారికి వీడ్కోలు

అందోలు, జూన్ 17, (ప్రజా జ్యోతి): జోగిపేట పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్సై పాండుకు స్థానచలనం జరిగింది. ఆయనను సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయానికి వేకెన్సీ రిజర్వ్ (వీఆర్)గా బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అదే సమయంలో సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో వీఆర్‌గా కొనసాగుతున్న గిరి శ్రీకాంత్‌ను జోగిపేట పోలీస్ స్టేషన్‌కు సబ్ ఇన్స్పెక్టర్‌గా నియమించారు.



జోగిపేటలో విధులు నిర్వహించిన కాలంలో ఎస్సై పాండు ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించారని స్థానికులు పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై త్వరితగతిన స్పందిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందారని తెలిపారు. ముఖ్యంగా శాంతిభద్రతల పరిరక్షణ, వివాదాల సామరస్య పూర్వక పరిష్కారం, ప్రజలతో స్నేహపూర్వక సంబంధాల ఏర్పాటులో ఎస్సై పాండు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని స్థానికులు కొనియాడారు. ఆయన బదిలీ వార్త తెలిసి పలువురు ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, యువకులు విచారం వ్యక్తం చేశారు. కాగా కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న ఎస్సై గిరి శ్రీకాంత్‌కు జోగిపేట ప్రజలు స్వాగతం పలుకుతూ శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

## సైబర్ నేరస్థులు పరాన్న జీవులు

**మొదటిపేజీ తరువాయి..**

సైబర్ నేరాలపై పెరుగుతున్న ముప్పుపై ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజలను ఆకర్షించి భారీ లాభాలొస్తాయని నమ్మబలికి వారిని మోసగించే వ్యక్తులు సమాజానికి ప్రమాదకరమంది. 'మీరు పరాన్నజీవులు.. పెట్టుబడిదారుల నుంచి డబ్బు తీసుకుని మోసం చేస్తున్నారు. మీలాంటి వారు జైల్లో ఉండటమే సమాజానికి శ్రేయస్కరం. సైబర్ నేరస్థుల విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలి. ఇలాంటి నేరాలు ఎప్పుడూ పాన్ ఇండియా స్థాయిలో జరుగుతూ ఉంటాయి. గుజరాత్‌లో ఒకరు, ఆ తర్వాత ముంబై మరొకరి నుంచి.. ఇలా అందరి నుంచి డబ్బులు వసూలు చేస్తారు' అని ధర్మాసనం పేర్కొంది. సందర్భంగా కోర్టుకు అందించిన వివరాలను ప్రస్తావిస్తూ.. గతేడాది చివరి నాటికి దేశంలో డిజిటల్ మోసాల కారణంగా రూ.3 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్టు పేర్కొంది న్యాయస్థానం. సైబర్ నేరాల తీవ్రతను ఇది విస్పష్టంగా తెలియజేస్తోందని వ్యాఖ్యానించింది. కాగా.. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(ఔఅఖీః) గణాంకాల ప్రకారం.. 2021 నుంచి 2023 మధ్య సుమారు 63 శాతం సైబర్ మోసాలు పెరగడంతో కేసుల సంఖ్య 86 వేల మార్కును దాటింది. వీటిలో కర్ణాటక తొలి స్థానంలో ఉండగా.. తెలంగాణ, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

## ఇరాన్ యుద్ధంతో ఇంధన సంక్షోభం

**మొదటిపేజీ తరువాయి..**

ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయాయి. దీనిని ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనకబడిన దేశాలను వాటిమానాన వాటిని వదిలేయొద్దని, వాటికి సహకరించేందుకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందుతోన్న దేశాలు ఈ షాక్‌లను తట్టుకొనేలా వ్యవస్థలు ఉండాలన్నారు. ఆయా దేశాల్లో ఉన్న మానవ వనరులను ప్రపంచ అభివృద్ధి భాగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సు నేపథ్యంలో ఇంతకుముందు మోదీ మాట్లాడుతూ.. ఇంధనం, ఆహారం, ఆరోగ్యం, సైబర్ సెక్యూరిటీ, ఆర్థిక భద్రత వంటి రంగాలు పెనవేసుకున్న ఈ ప్రపంచంలో.. మానవాళి పురోగతి, శ్రేయస్సు కోసం అంతర్జాతీయ భాగస్వామ్యాలను నిర్మించడం అత్యవసరమని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ సదస్సుకు ఫ్రాన్స్ ఆతిథ్యం ఇస్తోంది. ఆ దేశ ఆహ్వానం మేరకు మన ప్రధాని అక్కడకు వెళ్లారు. జీ-7లో కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యూకే, యూఎస్ఏ సభ్య దేశాలు. ఐరోపా యూనియన్ కూడా ఈ సదస్సుకు ప్రాతినిధ్యం వహిస్తోంది.



# అన్నదాతకు తప్పని తిప్పలు




**యూరియా బుకింగ్‌పై అవగాహన లేక రైతుల అవస్థలు**
**ఎరువుల ధరల పెరుగుదలతో ఆందోళనలో రైతులు..**
- సాగు ఖర్చులు భారం



**వానాకాలం సాగు పనులు ఊపందుకున్న వేళ రైతులు మరోసారి ఎరువుల కోసం అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా యూరియా పంపిణీ కోసం అమలు చేస్తున్న యాప్ ఆధారిత బుకింగ్ విధానంపై సరైన అవగాహన లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు ఎరువుల ధరలు పెరుగుతున్నాయనే ప్రచారం రైతుల్లో మరింత ఆందోళన కలిగిస్తోంది. పంటలు విత్తే సమయంలో రైతులకు అత్యావసరంగా అవసరమయ్యే యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల కొనుగోలులో సాంకేతిక సమస్యలు అడ్డంకిగా మారుతున్నాయి**

అందోలు, జూన్17, (ప్రజా జ్యోతి): వానాకాలం సాగు పనులు ఊపందుకున్న వేళ రైతులు మరోసారి ఎరువుల కోసం అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా యూరియా పంపిణీ కోసం అమలు చేస్తున్న యాప్ ఆధారిత బుకింగ్ విధానంపై సరైన అవగాహన లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు ఎరువుల ధరలు పెరుగుతున్నాయనే ప్రచారం రైతుల్లో మరింత ఆందోళన కలిగిస్తోంది. పంటలు విత్తే సమయంలో రైతులకు అత్యవసరంగా అవసరమయ్యే యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల కొనుగోలులో సాంకేతిక సమస్యలు అడ్డంకిగా మారుతున్నాయి. యాప్‌లో నమోదు చేయడానికి భూ వివరాలు, మొబైల్ నంబర్ ధృవీకరణ, ఓటీపీ నమోదు వంటి ప్రక్రియలపై చాలామంది రైతులకు పూర్తి అవగాహన లేకపోవడంతో ఎరువుల దుకాణాల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది.

**ఓటీపీ సమస్యలతో రైతుల ఇబ్బందులు :**

భూ రికార్డుల్లో నమోదైన మొబైల్ నంబర్లు ప్రస్తుతం రైతులు ఉపయోగిస్తున్న నంబర్లకు భిన్నంగా ఉండటం వల్ల ఓటీపీలు ఇతర నంబర్లకు వెళ్లుతున్నాయి. దీంతో బుకింగ్ ప్రక్రియ పూర్తికాక రైతులు తిరిగి తిరిగి దుకాణాలకు రావాల్సి వస్తోంది. వృద్ధ రైతులు, సాంకేతిక పరిజ్ఞానం తెలియని రైతులు ఈ సమస్యతో మరింత ఇబ్బందులు పడుతున్నారు.

**ఎరువుల ధరలపై ఆందోళన :**

ఇప్పటికే విత్తనాలు, పురుగుమందులు, కూలీల ఖర్చులు పెరిగి వ్యవసాయం భారంగా మారిందని రైతులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎరువుల ధరలు కూడా పెరుగుతున్నాయనే వార్తలు రావడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. సాగు ఖర్చులు పెరిగితే పెట్టుబడి భారం మరింత అధికమవుతుందని, పంటకు గిట్టుబాటు ధర రాకపోతే నష్టాలు తప్పవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సమయానికి ఎరువులు అందకపోతే దిగుబడులపై ప్రభావం:**

వ్యవసాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం పంట ఎదుగుదల దశల్లో సకాలంలో ఎరువులు వేయడం అత్యంత కీలకం. అవసరమైన సమయంలో ఎరువులు అందకపోతే దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంది. బుకింగ్ ప్రక్రియలో జాప్యం, సాంకేతిక సమస్యల కారణంగా రైతులు ఎరువులు పొందడంలో ఆలస్యం జరుగుతుండటంతో పంటలపై ప్రభావం పడే అవకాశం ఉందని చెబుతున్నారు.

**అవగాహన కార్యక్రమాలు అవసరం :**

యాప్ ఆధారిత విధానం పారదర్శకతకు దోహదపడినా, గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించకుండా అమలు చేయడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి. గ్రామ స్థాయిలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, మొబైల్ నంబర్ మార్పులు సులభతరం



చేయడం, ప్రత్యామ్నాయంగా మాన్యువల్ విధానాన్ని కూడా కొనసాగించడం అవసరమని సూచిస్తున్నారు.

**యూరియా సరఫరా సకాలంలో చేయాలి : రైతు ఈశ్వర్**

ఆందోలు మండలం రాంసానిపల్లి గ్రామానికి చెందిన రైతు ఈశ్వర్ తనకు ఉన్న సొంత భూమితో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకుని వరి, పత్తి పంటలు సాగు చేస్తున్నానని, సాగు కోసం సుమారు 30 బస్తాల యూరియా, 20 బస్తాల ఇతర ఎరువులు అవసరమవుతాయని చెప్పారు. ప్రస్తుతం యూరియా బుకింగ్ విధానంపై సరైన అవగాహన లేక మాలాంటి కౌలు రైతులు ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల ధరలు పెరుగుతాయనే ఉద్దేశంతో కొందరు రైతులు ముందుగానే కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తుండగా, చాలా విక్రయ కేంద్రాల్లో యూరియా నిల్వలు లేవని చెబుతున్నారని పేర్కొన్నారు.



ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని కృత్రిమ ఎరువుల సరఫరాలో జాప్యాన్ని తొలగించాలని, రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. పంటల పెరుగుదల దశలో ఎరువులు అందకపోతే దిగుబడులపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఈశ్వర్ ఆందోళన వ్యక్తం చేశారు.

## వరంగల్ పర్యటనలో పవన్ కళ్యాణ్



**మొదటిపేజీ తరువాయి..**

నిరంజన్ మాటలకు పవన్ చలించి పోయారు. నిరంజన్‌ను హత్తుకుని ముద్దాడారు. తను ఆరోగ్యంగా ఉన్న సమయంలో పవన్ పాటలకు వేసిన డాన్స్‌ల వీడియోలను నిరంజన్.. పవన్‌కు చూపించారు. తిరుమల నుంచి తెప్పించిన వస్త్రాన్ని నిరంజన్‌కు అందించారు. భద్రకాళి ఆలయంలో పూజ చేయించిన అమ్మవారి వెండి ప్రతిమను నిరంజన్



తల్లిదండ్రులకు అందజేశారు. ఇక, పవన్ పర్యటన నేపథ్యంలో అభిమానులు పెద్ద సంఖ్యలో బాలుడి ఇంటి దగ్గరికి చేరుకున్నారు. కాగా, నిరంజన్‌కు చిన్నప్పటి నుంచి పవన్ అంటే ప్రత్యేక అభిమానం. ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న అతడు తన అభిమాన హీరో పవన్ కల్యాణ్‌ను కలవాలన్న కోరికను కుటుంబసభ్యులతో వెలిబుచ్చాడు. ఈ విషయం పవన్ వరకు వెళ్లింది. ఆయన తన అభిమాని కోసం హనుమకొండకు వచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన అభిమానిని కలిశారు. అతడికి చెప్పలేనంత సంతోషాన్ని అందించారు. జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ అనే బాలుడు తనకు అభిమాని అని, తనను కలవాలన్న అతడి ఆకాంక్షను తెలుసుకున్న పవన్.. ఉదయం నేరుగా బాలుడి నివాసానికి వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. తన పర్యటనకు సంబంధించిన ఫొటోలతో 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కొద్ది రోజుల క్రితం వరంగల్ జిల్లా హనుమకొండకు చెందిన నిరంజన్ అనే యువకుడు అరుదైన వ్యాధితో పోరాడుతూ నన్ను కలవాలనే ఆకాంక్షను వ్యక్తం చేసిన వీడియోను చూశాను. నిరంజన్ ఆకాంక్షను నెరవేర్చాలని భావించాను. ఈరోజు హనుమకొండలోని అతని నివాసానికి వెళ్లి పరామర్శించాను. అరుదైన వ్యాధితో చేస్తున్న పోరాటంలో అతడి అసాధారణ ధైర్యం, ఆత్మవిశ్వాసం, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న తీరు స్ఫూర్తిదాయకం. తీవ్రమైన అనారోగ్య సమస్యల మధ్య నిరంజన్ చూపుతున్న మనోధైర్యం ప్రశంసనీయం. నిరంజన్ సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని ప్రార్థించాను. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు అతనిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. భగవంతుని ఆశీస్సులతో నిరంజన్ త్వరగా కోలుకోవాలి. ప్రియమైన నిరంజన్.. నీ ధైర్యం నీ కష్టాలకంటే గొప్పది. త్వరలో నిన్ను సంపూర్ణ ఆరోగ్యంతో, చిరునవ్వుతో, మరింత ఉత్సాహంగా చూడాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. అదే సమయంలో వరంగల్, హనుమకొండ పర్యటనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖకు కృతజ్ఞతలు. తెలంగాణ ప్రజలు నాపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయత, అభిమానానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదాలు, ప్రేమ నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి. నాపై మీ మమకారాన్ని జీవితాంతం నా హృదయాంతరాల్లో నిలుపుకొంటాను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ ఓ కుక్క పిల్ల బొమ్మ చూపించి దాన్ని పెంచుకోవాలని ఉందని చెప్పగా, కొని పంపుతానని పవన్ హామీ ఇచ్చారు. కుక్కను పెంచుకోవడానికి ఇంటి ఓనర్స్ అనుమతి కావాలని నిరంజన్ తండ్రి చెప్పగా, స్వయంగా ఆ ఇంటి ఓనర్స్‌ని పిలిపించి మాట్లాడారు. నిరంజన్ తల్లిదండ్రులు వృత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో కాకతీయ ఆసుపత్రి క్యాంటిన్‌లో పని చేసేవాళ్లమని చెప్పగా, వారి జీవనోపాధి మెరుగుపర్చేందుకు క్యాంటిన్ పెట్టించాలని జనసేన తెలంగాణ రాష్ట్ర నేతలకు సూచించారు. నిరంజన్ పరామర్శ పూర్తయిన వెంటనే పవన్ వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆయన వెంట జనసేన నేతలు శంకర్ గౌడ్, శ్రీరామ్ తాళ్లూరి, రాధారం రాజలింగం, ఆర్ కె సాగర్ తదితరులు ఉన్నారు.

## హర్మూజ్‌లో ఆంక్షలు ఉండరాదు

**మొదటిపేజీ తరువాయి..**

ఆర్థిక వ్యవస్థకు మేలు జరిగిందన్నారు. ఇరు దేశాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం జరగనుందని చెప్పారు. పశ్చిమాసియాలో శాంతి నెలకొనేందుకు కృషి చేసినందుకు అధ్యక్షుడు ట్రంప్‌నకు మోడీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి నేతల మధ్య కీలక సంభాషణ జరిగింది. ట్రంప్‌తో ప్రధాని మోడీ ఇలా అన్నారు.. 'ప్రపంచానికి హార్ముజ్‌ను తెరవడం అత్యవసరం. సముద్రయాన స్వేచ్ఛను కచ్చితంగా కాపాడాలని.. దానిపై మనం ప్రత్యేక దృష్టి సారించాలని మేము ఎప్పుడూ చెబుతూనే ఉన్నాం.

సముద్ర వాణిజ్య రంగంలో లక్షలాది మంది భారతీయ నావికులు ప్రపంచవ్యాప్తంగా వివిధ సముద్రాల్లో విధుల్లో ఉన్నారు. ఇది చాలా ముఖ్యమని నేను భావిస్తున్నాను? ఒప్పందంలో నావికుల భద్రతకు భరోసా లభిస్తుందని.. వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని నాకు నమ్మకం ఉందని అన్నారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. 'ఫ్రాన్స్‌లో మాకు కొన్ని అద్భుతమైన సమావేశాలు జరిగాయి. ముఖ్యంగా భారత ప్రధాని మోడీతో చాలా మంచి చర్చలు జరిగాయి. మేము వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాం. అమెరికా-భారతదేశం మధ్య చాలా విషయాలు జరుగుతున్నాయి. అమెరికా అత్యుత్తమ స్థితిలో ఉంది. మా ఆర్థిక వ్యవస్థ 19.2 ట్రిలియన్ డాలర్లకు పైగా స్థాయికి చేరుకుంది. మేము కర్మాగారాలను, మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నాం. ప్రధాని మోడీ అమెరికాలో భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. అక్కడ చాలా ఖర్చు చేస్తున్నారు. ఆ కృషిని మేము అభినందిస్తున్నాం. మోడీ నాకు చాలా కాలంగా మిత్రుడు. మా మధ్య ఎప్పుడూ గొప్ప సంబంధం ఉంది. మీతో కలిసి ఉండటం చాలా సంతోషంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు. నాకు భారతదేశం పట్ల చాలా గౌరవం ఉంది. మోడీ ఉన్నంతకాలం భారతదేశం పోషించాల్సిన పాత్ర చాలా ఉంది. మోడీ ఎప్పుడూ ప్రశాంతంగా కనిపిస్తారు. కానీ చాలా గట్టి మనిషి అంటూ అభినందించారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967